


# తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 162 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 14 ఆదివారం జులై 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-

## బెడిసికొడుతున్న వ్యూహం



వలసలతో సంక్షోభంలోకి కాంగ్రెస్

ఆయా నియోజకవర్గాల్లో రెండు వర్గాలుగా చీలికలు

మదనపడుతున్న కాంగ్రెస్ నేతలు

హస్తం పార్టీ పెద్దలకు తలనొప్పి

సయోధ్యపై దృష్టి సారించని అధికార పార్టీ

**హైదరాబాద్, జూలై 13** తెలంగాణ కాంగ్రెస్ పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కాంగ్రెస్ లో చేర్చుకొని ప్రతిపక్షాన్ని వీక్ చేయడం.. ఎట్ ది సేమ్ టైం.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యుల వ్యూహం బెడిసికొడుతున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆకర్షించి ప్రభుత్వాన్ని సుస్థిరం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తుండగా, కొంతమంది కాంగ్రెస్ నేతలు? వలస ఎమ్మెల్యేలతో కలవకుండా పార్టీని మరింత సంక్షోభంలోకి నెట్టేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో ఇప్పటివరకు ఏడుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటే? ఆయా నియోజకవర్గాల్లో అప్పటికే ఉన్న నేతలు కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో దూరంగా ఉంటుండటంతో పార్టీ రెండు వర్గాలుగా విడిపోతోందని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలను చేర్చుకోడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నేతలు వారితో అస్సలు కలిసేందుకు ఇష్టపడటం లేదని చెబుతున్నారు. తమ రాజకీయ ప్రత్యర్థులను కాంగ్రెస్‌లో చేర్చుకుని, తమకు సరైన గౌరవం ఇవ్వడం లేదని ఎక్కువమంది మదనపడుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ సమస్య దాదాపు ప్రతినియోజకవర్గంలోనూ కనిపిస్తుండటంతో పాత, కొత్త నేతల మధ్య సమన్వయం కాంగ్రెస్ పెద్దలకు తలనొప్పిగా మారిందంటున్నారు. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోగా, తొలుత ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్‌ను ఆకర్షించి పార్టీలోకి ఆహ్వానించారు. కానీ, నాగేందర్‌కు ప్రత్యర్థిగా కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన విజయారెడ్డి మాత్రం దానం చేరికను సహించలేకపోతున్నారు. దానం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని దాదాపు నాలుగైదు నెలలు కావస్తున్నా, విజయారెడ్డితో సయోధ్య కుదరడం లేదంటున్నారు. దానం నాగేందర్ రాకను వ్యతిరేకిస్తూ.. పి.విజయారెడ్డి అనుచరులు ఏకంగా గాంధీభవన్‌లో

మిగతా 2లో

## కాంగ్రెస్‌లోకి మరో ఎమ్మెల్యే

కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్‌రెడ్డి

సీఎం రేవంత్‌ను కలిసిన పటాన్‌చెరు ఎమ్మెల్యే

'గూడెం' చేరికపైనా జోరుగా ప్రచారం



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం మధ్యాహ్నం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పటివరకు బీఆర్ఎస్ నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా, అరెకపూడి గాంధీ చేరికతో ఆ సంఖ్య తొమ్మిదికి చేరింది.

2

## ఆగస్టులో అమెరికాకు సీఎం

వారం రోజులపాటు పర్యటన



ఆగస్టు 3న అమెరికాకు ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టులో అమెరికాలో పర్యటించనున్నారు. ఆగస్టు 3 నుంచి 10 వరకు వారంపాటు ఆయన పర్యటన కొనసాగనున్నది. ఇందుకోసం ఆయన శుక్రవారం తన పాస్‌పోర్ట్‌ను రెన్యువల్ చేయించుకున్నారు.

2

## మాడల్ స్కూళ్ల టీచర్లకు అందని జీతాలు

కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనం

జీతాలు అందక అనేక ఇబ్బందులు

మాజీమంత్రి హరీశ్‌రావు



ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆచరణలో మాత్రం అలసత్వం ప్రదర్శిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.

2

## కనిపించని కేకే మార్క్..

మేయర్ పదవితో అసంతృప్తి

ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి ఆటంకాలు

సాధారణ సమావేశాల నిర్వహించలేకపోతున్న మేయర్

**హైదరాబాద్, జూలై 13** తెలంగాణలో మోస్ట్ పవవర్‌ఫుల్ పదవి? మోస్ట్ గ్లామరస్ పదవి అంటూ ఏదైనా ఉందంటే అది.. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ మేయర్ పదవే? హైదరాబాద్ మేయర్‌కు ఉండే పవర్ అట్లాంటిట్లాంది కాదు. కోట్ల రూపాయల టర్నోవర్. వేల మంది ఉద్యోగులు, కోట్లాది జనాభాకు సేవ చేసే అవకాశం మేయర్ పదవికి ఉంటుంది. అలాంటి పదవిలో ఉన్న ప్రస్తుత మేయర్ గద్వాల విజయలక్ష్మి? తన పదవితో సంతృప్తి చెందలేకపోతున్నారంటున్నారు. సీనియర్ నేత కేకే కుమార్తెగా రాజకీయాల్లోకి వచ్చిన విజయలక్ష్మి గ్రేటర్ మేయర్‌గా మూడేళ్ల క్రితం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కానీ, ఇప్పటివరకు పాలనలో తన మార్క్ చూపలేకపోతున్నారు. బాధ్యతలు చేపట్టి మూడేళ్లైనా ఇప్పటికీ కార్పొరేషన్ పాలనపై పట్టు సాధించలేకపోతున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు మేయర్ విజయలక్ష్మి. రాజకీయంగా కాకలు తీరిన కేకే వారసురాలిగా మేయర్ విజయలక్ష్మి పాలనపై తన మార్కు చూపలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. మూడేళ్లుగా మేయర్‌గా ఉన్నా, ఆమె విధి నిర్వహణపై వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. అంతకు ముందు మేయర్‌గా ఉన్న బొంతు రామ్మోహన్



ప్రతి పనిలోనూ తనదైన శైలిలో దూకుడు చూపేవారు. అయితే ఆ తర్వాత మేయర్‌గా వచ్చిన విజయలక్ష్మి మాత్రం కార్పొరేషన్ సమావేశాలు నిర్వహించడం తప్ప తన మార్క్ చూపలేకపోయారు. బీఆర్ఎస్ తరఫున మేయర్‌గా ఎన్నికైన విజయలక్ష్మి అధికారం మారిన వెంటనే కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఇప్పుడు సాధారణ సమావేశాలు నిర్వహించడం కూడా మేయర్‌కు సవాల్‌గా మారిపోయింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి సమావేశ నిర్వహణకు సైతం ఆటంకాలే ఎదురౌతున్నాయి. దీంతో ప్రతివారం నిర్వహించాల్సిన స్టాండింగ్ కమిటీ, ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశాలపైనా మేయర్ పెద్దగా దృష్టి పెట్టడం లేదంటున్నారు. ప్రపంచంలోనే బెస్ట్ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని ప్రభుత్వాలు ప్రతిపాదనలు సిద్ధం చేస్తుంటే? ఆ ప్రతిపాదనలను

మిగతా 2లో

## ఎమ్మెల్యేలకు మీరెంత ఇస్తున్నారు ?

కాంగ్రెస్‌లో చేరేందుకు ఎంత మొత్తం ఇస్తున్నారు?

కర్ణాటకలో బీజేపీ ప్రలోభ పెడుతున్నదంటున్నారు..

తెలంగాణలో ఎమ్మెల్యేలకు మీరెంత ఇస్తున్నారు?

బీఆర్ఎస్ నేత కేటీఆర్



ఎమ్మెల్యేలకు మీరిచ్చే రేటెంత? తెలంగాణలో ఇతర పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను చేర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎంత ఆఫర్ చేస్తున్నదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ప్రశ్నించారు.

2

'ఔట్‌సోర్సింగ్' ఉద్యోగులకు

## ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రభుత్వోద్యోగులతో సమానంగా గుర్తించాలి

ఎంపీలు ఈటల, ఆర్ కృష్ణయ్య

2



ఔట్‌సోర్సింగ్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వోద్యోగులతో సమానంగా గుర్తించాల ని ఎంపీలు ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### ఆగస్టులో అమెరికాకు సీఎం

హైదరాబాద్, జూలై 13 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టులో అమెరికాలో పర్యటించనున్నారు. ఆగస్టు 3 నుంచి 10 వరకు వారంపాటు ఆయన పర్యటన కొనసాగనున్నది. ఇందుకోసం ఆయన శుక్రవారం తన పాస్‌పోర్ట్‌ను రెన్యువల్ చేయించుకున్నారు. అయితే అధికారిక పర్యటనా? వ్యక్తిగత పర్యటనా? అనే అంశంపై ఇంకా ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉన్నది. పర్యటనలో భాగంగా ఎన్నారై పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహిస్తారని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తారని సమాచారం. దీంతోపాటు కాంగ్రెస్ అనుబంధ ఎన్నారైలతోనూ సమావేశం అవుతారని తెలిసింది.

### మీరెంత ఇస్తున్నారు ?

హైదరాబాద్, జూలై 13 : తెలంగాణలో ఇతర పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను చేర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎంత ఆఫర్ చేస్తున్నదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ప్రశ్నించారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు మీరు నిర్ణయించిన రేటెంత రాహుల్‌జీ అని ఎక్స్ వేదికగా కేటీఆర్ అడిగారు. కర్ణాటకలో అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టేందుకు బీజేపీ ఒక్కొక్కరికి రూ.50 కోట్లు ఆఫర్ చేస్తున్నదని ఆ రాష్ట్ర సీఎం సిద్దరామయ్య ఆరోపించిన వార్తను కేటీఆర్ ట్యాగ్ చేశారు. కర్ణాటకలో బీజేపీ 'ఆపరేషన్ కమల'ను అమలు చేస్తున్నదని, అందులో భాగంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను రాజీనామా చేసి రమ్మంటున్నదని, ఉప ఎన్నికల్లో వారికి నిధులను సమకూరుస్తామని హామీ ఇస్తున్నదని సిద్దరామయ్య ఆరోపించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఎంతమొత్తం ముట్టజెప్తున్నదని కేటీఆర్ పరోక్షంగా నిలదీశారు. తెలంగాణలో ఆర్‌ఆర్ (రేవంత్ రెడ్డి) టాక్స్ కలెక్షన్లు త్రిపుల్ ఆర్, కల్కి2898 సినిమాల కలెక్షన్లు మించిపోయాయి కదా? అంటూ ఎద్దేవా చేశారు.

### కనిపించని కేకే మార్క్..

సాకారం చేయాల్సిన మేయర్ కు మాత్రం అన్నీ ఆటంకాలే ఎదురవుతున్నాయి. ఈ మూడేళ్లలో ఆమె నగరంలో పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఘటన ఒక్కటీ లేదని గతంలో కాంగ్రెస్, బీజేపీలు విమర్శిస్తే? ఇప్పుడావంతు బీఆర్‌ఎస్, బీజేపీలు తీసుకుంటున్నాయి. కేవలం అధికారులపై ఆధారపడటం వల్ల ప్రజా సమస్యలు పరిష్కారమవడం లేదంటున్నారు విపక్ష సభ్యులు. పైగా మేయర్ మాట్లాడే విధానం వివాదాస్పదమవుతుండటంతో రోజురోజుకు శత్రువులను పెంచుకుంటున్నారనే టాక్ ఎక్కువగా ఉంది. చివరకు కార్పొరేటర్లను సైతం ఆఫ్ట్రాల్ అంటూ మాట్లాడిన అంశం చర్చనీయాంశంగా మారిందిఎప్పుడూ అధికార పార్టీలో ఉండే మేయర్? నగరాభివృద్ధికి చేసిందేమీ లేదనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టడంలో విఫలమతున్నారని అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రస్తుతం జీహెచ్‌ఎంసీ 6 వేల 500 కోట్ల రూపాయల అప్పుల్లో కూరుకుపోయింది. రుణాలకు వడ్డీ కింద ప్రతిరోజూ కోటిన్నర రూపాయలు చెల్లిస్తున్నారు. ఇంతటి ఆర్థిక భారంలో ఉన్న కార్పొరేషన్‌ను గట్టెక్కించాల్సిన బాధ్యతనూ మేయర్ విస్మరించారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో బీఆర్‌ఎస్ లో ఉన్న మేయర్? అప్పటి ప్రభుత్వం తనకు స్వేచ్ఛ ఇవ్వలేదని రెండున్నరేళ్లు గడిపేశారని.. ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో చేరి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారని ఆశిస్తే.. ఇప్పుడూ తీరు మారే పరిస్థితులు కనపించడం లేదనే టాక్ నడుస్తోంది.

### శ్రీజయ కెమికల్స్ ఘటనలో కార్మికుడు మృతి

యాదాద్రిచౌటుప్పల్ (మం) దండు మల్కాపురం వద్దగల శ్రీజయ కెమికల్ కంపెనీలో గ్యాస్ లీక్ ఘటనలో కార్మికుడు మృతి చెందాడు. శుక్రవారం నాడు గ్యాస్ లీకై పదకొండు మంది కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. వారిలో ఎనిమిది మందిని 8 మందిని వనస్థలిపురంలోని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కార్మికుడు మృతి చెందాడు. మరో ఐదుగురి పరిస్థితి విషమంగా వుంది. నాలుగు నెలల క్రితం ఇలాంటి ఘటనలో కార్మికుడు మృతి చెందాడని సమాచారం.

### కాంగ్రెస్ లోకి మరో ఎమ్మెల్యే

హైదరాబాద్, జూలై 13

తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు హస్తం పార్టీలో చేరగా.. తాజాగా ఆ పార్టీ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శనివారం కాంగ్రెస్‌లో చేరారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గాంధీతో పాటు ఆయన అనుచరులు, పలువురు కార్పొరేటర్లు హస్తం తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఇప్పటివరకూ హస్తం పార్టీలో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరింది. ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాస్ గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరారు.

ఇక రాత్రి 8.30 ప్రాంతంలో ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పటాన్‌చెరు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సీఎం నివాసానికి వెళ్లడం రాజకీయవర్గాల్లో కలకలం సృష్టించింది. ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వెళ్లిపోయినా..ఆయన చేరికకూ ముహూర్తం కుదిరినట్టు జోరుగా ఊహాగానాలు వస్తున్నాయి.

'అభివృద్ధి కోసమే'

నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అభివృద్ధిపై సీఎం రేవంత్ తనకు హామీ ఇచ్చారని.. అందుకే కార్యకర్తలు, శ్రేయోభిలాషుల సూచనతోనే పార్టీ మారుతున్నట్లు చెప్పారు.

## మాడల్ స్కూళ్ల టీచర్లకు అందని జీతాలు

హైదరాబాద్, జూలై 13 : ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆచరణలో మాత్రం అలసత్వం ప్రదర్శిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నామనే మాటలు కేవలం పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితమవుతున్నాయని ఆరోపించారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. మాడల్ స్కూల్ టీచర్లకు గత 7 నెలల నుంచి ఏ నెలలో కూడా ఒకటో తేదీన వేతనాలు చెల్లించకపోవడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ నెలలో 13వ తారీఖు వచ్చినా మాడల్ స్కూల్స్ రెగ్యులర్ టీచర్స్‌కు జీతాలు అందక అనేక ఇబ్బందులు ఎదురొంటున్నారని తెలిపారు. ఈ నెల 8వ తేదీన సగం మంది ఉద్యోగులకు మాత్రమే వేతనాలు చెల్లించిన సరారు..రంగారెడ్డి, నిజామాబాద్, వనపర్తి, సూర్యాపేట, సంగారెడ్డి, సిద్దిపేట, సిరిసిల్ల, పెద్దపల్లి వంటి జిల్లాల్లో పనిచేస్తున్న వెయ్యి మందికి పైగా రెగ్యులర్ టీచర్స్‌కి ఇంకా జీతాలు చెల్లించలేదని పేర్కొన్నారు. వీరితో పాటు మాడల్ స్కూల్స్‌లో పనిచేసే ఔట్ సోర్సింగ్, హవర్లీ బేస్డ్ టీచర్స్ (హెచ్‌బీటీ) దాదాపు రెండు వేల మంది ఇంకా జీతాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గౌరవించి ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

రూ.42 వేల వేతనం ఇవ్వాల్సిందే

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేసే గెస్ట్ లెక్చరర్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పడం బాధాకరమని హరీశ్‌రావు పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే 42 వేల రూపాయల వేతనం చెల్లిస్తామని అభయహస్తం మ్యానిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. వారి ఉద్యోగ భవిష్యత్తును దెబ్బతీసేలా కేవలం మార్చి 31 నుంచి జూలై 31 వరకే కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. ఇందులో ఏప్రిల్, మే నెలల్లో సెలవులే ఉండగా, కేవలం జూన్, జూలై నెలకు మాత్రమే పొడిగింపు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల పదేండ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న 1,654 మంది గెస్ట్ లెక్చరర్ల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని తెలిపారు. విద్యాసంవత్సరం మధ్యలో ఉద్యోగాలు నిలిపివేస్తే, ఎలా బతికేది అని లెక్చరర్లు, వారి కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతి విద్యాసంవత్సరానికి పొడిగింపు ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. గెస్ట్ లెక్చరర్ల వ్యవస్థను ఎత్తి వేసేందుకు కుట్ర జరుగుతున్నట్టు వారు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్యలు పరిషరించాలని డిమాండ్ చేశారు. అభయహస్తం మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్టు గెస్ట్ లెక్చరర్లకు భరోసా ఇవ్వడంతోపాటు, నెలకు రూ.42 వేల వేతనం చెల్లించి, విద్యాసంవత్సరం చివరి వరకు ఉద్యోగ కాలాన్ని పొడగించాలని బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## 'ఔట్‌సోర్సింగ్'కు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఖైరతాబాద్, జూలై 13: ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వోద్యోగులతో సమానంగా గుర్తించాల ని ఎంపీలు ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఔట్ సో ర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. అడ్డా మీద కూలీలకు రూ.600 నుంచి రూ.800 వస్తుంటే, చదువుకున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రూ.400 మాత్రమే వస్తున్నాయని ఈటల రాజేందర్ తెలిపారు. ప్రభుత్వ సీనియర్ ఉద్యోగులకు లక్షకు పైగా వేతనాలు ఉంటే, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లో పీహెచ్‌డీ చేసిన వారున్నా రూ.12 వేల జీతం తీసుకొని పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రె స్ ప్రభుత్వం చొరవ తీసుకొని పీఆర్సీ పద్ధతిలోనే వేతనాల పెం పు వంటి చర్యలు చేపట్టాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల డి మాండ్లకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. ప్రైవేట్ ఏజెన్సీల చేతుల్లో శ్రమదోపిడీకి గురవుతున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవేనని కృష్ణయ్య తెలిపారు. సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉన్నదని గుర్తు చేశారు. ఖాళీల ఆధారంగా అర్హులైన వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. పులి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బెడిసికొడుతున్న వ్యూహం

నిరసనకు దిగారు. అయినా ఈ ఇద్దరి మధ్య రాజీ కుదర్చడంలో కాంగ్రెస్ నాయకత్వం పెద్దగా దృష్టి పెట్టినట్లు లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఖైరతాబాద్‌కు చెందిన ఈ ఇద్దరూ ఇప్పటివరకు ఒకరి ముఖాలు ఒకరు చూసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇక స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేరిక విషయంలోనూ ఇదే సీన్ కనిపించింది. కడియం శ్రీహరికి ప్రత్యర్థిగా పోటీ చేసిన కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఇందిర? కడియంతో ఎడమొహం పెడమొహంగానే వ్యవహరిస్తున్నారు. కడియం చేరికను ఇందిర వర్గం తీవ్రంగా వ్యతిరేకించిన విషయం తెలిసిందే. అదే విధంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం చేరికను ఆయనపై ఓడిన ఏనుగు రవీందర్ రెడ్డితో పాటు స్థానిక కాంగ్రెస్ క్యాడర్ ఇప్పటికీ జీర్ణించుకోవడం లేదని టాక్ నడుస్తోంది. ఇక జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేరిన తర్వాత జరిగిన రచ్చ అంతా ఇంతా కాదు. ఎప్పుడూ లాస్ట్ చాన్స్ అంటూ ఎన్నికల్లో పోటీ చేసే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.. తన స్థానంలో మరొకరు నియోజకవర్గానికి రావడాన్ని ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. ఏకంగా ఢిల్లీ స్థాయిలో నిరసనకు దిగడమే కాకుండా, తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానంటూ హైకమాండ్ కే హెచ్చరికలు పంపారు. కాంగ్రెస్ పెద్దలు సర్ది చెప్పడంతో జీవన్‌రెడ్డి మెత్తపడినా, ఎమ్మెల్యే సంజయ్‌తో చేతులు కలిపే విషయంలో మాత్రం ససేమిరా అంటున్నారు. జీవన్‌రెడ్డి ఎపిసోడ్ మరచిపోకముందే తాజాగా కాంగ్రెస్‌లో చేరిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి విషయంలోనూ ఇదే స్థాయిలో రచ్చ జరిగింది. గద్వాలలో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన సరిత తిరుపతయ్యతోపాటు ఆమె అనుచరులు.. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే రాకను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సరితకు నచ్చజెప్పినా ఆమె అనుచరులు వినలేదు. గద్వాల నుంచి వందల సంఖ్యలో గాంధీభవన్‌కు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు దుమ్ము లేపారుఇలా దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ సమస్యలు ఉన్నాయని? పాత, కొత్త కాంగ్రెస్ అంటూ విభజన రేఖ గీసుకుని క్యాడర్ గ్యాప్ మెయింటైన్ చేస్తోందని అంటున్నారు. దీని వల్ల కాంగ్రెస్ మరింత బలపడాలనే ప్లాన్ బెడిసికొట్టే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు విశ్లేషకులు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్న నేతల విషయంలో పార్టీ పెద్దలు ముందుగానే మాట్లాడి పాత క్యాడర్‌ను ఒప్పిస్తే ఇలాంటి సమస్య ఎదురయ్యేది కాదంటున్నారు. సమస్యలు వచ్చిన నియోజకవర్గాల్లో ఎక్కువ రాత్రికి రాత్రి నిర్ణయం తీసుకున్నవే కావడంతో రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ గ్యాప్ అనేది నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్ పంచాయతీతో మరింత ముదిరే అవకాశాలే ఉన్నాయని కేడర్ భావిస్తోంది.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# రత్నభాండార్‌లో ఏముంది...



ఒడిశాలోని పూరీ శ్రీక్షేత్ర రత్న భాండాగారం ఓ అద్భుతమైన ఖజానా. జగన్నాథుని వెలకట్టలేని విలువైన ఆభరణాలను ఐదు చెక్కపెట్టెల్లో ఉంచి, రహస్య గదిలో భద్రపరిచారు. పూర్వం అప్పుడప్పుడు దానిని తెరిచి సంపద లెక్కించేవారు. 1978 తర్వాత దానిని తెరవలేదు. దీంతో ఆ భాండాగారంపై ఎన్నో వివాదాలు కొనసాగాయి. అసలు రత్న భాండాగారం తాళం ఏమైందనే అంశమే మొన్నటి ఎన్నికల్లో అంశమైంది. చివరకు కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూరీ జగన్నాథ ఆలయంలోని ఖజానాను తెరవాలని నిర్ణయించారు.దాదాపు 46 ఏళ్ల తర్వాత ఈ నెల 14న పూరీ జగన్నాథుని ఆలయంలోని భాండాగారాన్ని తెరవనున్నారు. ఆభరణాల లెక్కింపుతో పాటు అవసరమైన రిపేర్లు చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ బిశ్వనాథ్ రథ్ కమిటీ భాండాగారాన్ని తెరవాలని ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. ఈనెల 14న భాండాగారం తెరిచేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ కమిటీలోని 16 మంది సభ్యులు తీర్మానం చేశారు. భాండాగారం తెరవడంతో పాటు సంపద లెక్కింపు, ఆభరణాల భద్రతపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది కమిటీ.భాండాగారం తాళం విషయంలో ఉన్న వివాదంపై కూడా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేసింది జస్టిస్ బిశ్వనాత్ రథ్ కమిటీ. భాండాగారం డూప్లికేట్ తాళపుచెవి కలెక్టరేట్‌లోని ట్రెజరీలో ఉందని.. దాంతో తెరుచుకోకపోతే తాళం పగలగొట్టి తలుపులు తెరుస్తామంటున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో లెక్కింపు చేపట్టనున్నారు. అయితే ఈ లెక్కింపు ఎప్పటిలోపు పూర్తి అవుతుందో అప్పుడే చెప్పలేం అంటోంది జస్టిస్ బిశ్వనాథ్ రథ్ కమిటీ. నగల లెక్కింపు కంప్లీట్ అయ్యే వరకు కమిటీ సభ్యులందరూ శాకాహారం తింటూ, నియమ నిష్టలతో ఉంటారు.జగన్నాథుడి వజ్ర, వైఢూర్యాలు, గోమేధిక, పుష్యరాగాలు, కెంపులు, రత్నాలు, స్వర్ణాభరణాలు, వెండి ఇతర బరువు, నాణ్యత పరిశీలించడానికి నిపుణులు అవసరం. జస్టిస్ బిశ్వనాథ్ రథ్ కమిటీ సభ్యులు కేవలం ఆభరణాల లెక్కింపును మాత్రమే పర్యవేక్షిస్తారు. రత్న భాండాగారంలోనే నగల లెక్కింపు సాధ్యం కాదంటున్నారు అధికారులు. ఈ సంపదను మరోచోటికి తరలించి పటిష్ఠ భద్రత మధ్య లెక్కించే అవకాశం ఉంది. సీసీ కెమెరాలు, ప్రత్యేక పోలీసు బలగాల సమక్షంలో లెక్కింపు, నాణ్యతను పరిశీలించనున్నారు. గట్టి భద్రత మధ్య లెక్కింపు జరగనుంది. మరోవైపు రత్న భాండాగారం రిపేర్ల కోసం మరో కమిటీ అవసరమని జస్టిస్ రథ్ కమిటీ అభిప్రాయపడింది.పూరీ జగన్నాథుని ఆభరణాలను ఐదు చెక్కపెట్టెల్లో ఉంచి, రహస్య గదిలో భద్రపరిచారు. పూర్వం మూడేళ్లు లేదా ఐదేళ్లకోసారి ఈ గది తలుపులు తెరిచి సంపద లెక్కించేవారు. చివరిసారిగా 1978లో లెక్కించగా, 70 రోజులు పట్టింది. అప్పట్లో కొన్ని నగలను వదిలేయడంతో సందేహాలున్నాయి. ఈ నేపథ్యంలో హైకోర్టులో దాఖలైన పిటిషన్‌ను విచారణ జరిపిన న్యాయస్థానం భాండాగారం తెరిచి సంపద లెక్కించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు కూడా దీన్ని సమర్థించింది. రహస్య గదుల్లోకి వర్షపు నీరు లీకై గోడలు బీటలు వారుతుండటంతో రిపేర్లు చేయాలని కోర్టులు 2018లోనే పురావస్తు శాఖను ఆదేశించాయి. కానీ ముందడుగు పడలేదు. దీన్ని మొన్నటి ఎన్నికల్లో బీజేపీ ప్రచారాస్త్రంగా చేసుకుంది. తాము అధికారంలోకి వస్తే భాండాగారం తెరిపిస్తామన్న హామీకి కట్టుబడి, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బిశ్వనాథ్ రథ్ అధ్యక్షతన 16 మందితో కమిటీ వేసింది. కమిటీ ఇప్పుడు రత్న భాండాగారాన్ని తెరవనుంది.

## కలబంద(అలోవీర) ? అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు !



వేలాది సంవత్సరాలుగా వాడుకలో ఉన్న అత్యంత ప్రాచుర్యం పొందిన ఔషధ మొక్కలలో కలబంద ఒకటి. చర్మ గాయాల చికిత్సకు ఇది చాలా ప్రసిద్ధి చెందింది. ఇది ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. చిన్న కాండం మెరిసే మొక్క దాని ఆకులలో తేమను నిల్వ చేస్తుంది మరియు ఔషధ, సౌందర్య మరియు ఆహార పరిశ్రమలలో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. కలబంద కాండంలోని జెల్‌లో బయోయాక్టివ్ సమ్మేళనాలు అనగా విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మరియు అమైనో ఆమ్లాలు ఉంటాయి.

కలబంద యొక్క కొన్ని ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు:

1.ఇది యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది:

కలబందలో పాలీఫెనాల్స్ అని పిలువబడే అత్యంత ప్రయోజనకరమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఈ పాలీఫెనాల్స్, అలాగే కలబందపై కనిపించే ఇతర సారూప్య సమ్మేళనాలు మానవులలో బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల పెరుగుదలను నిరోధించగలవు.

2.కోతలు మరియు కాలిన గాయాలను నయం చేయడంలో సహాయపడుతుంది:

చర్మంపై కలబంద జెల్ వేయడం ద్వారా ఔషధంగా కూడా ఉపయోగించవచ్చు. పుండ్లు, కోతలు మరియు కాలిన గాయాల చికిత్స కోసం ఇది పురాతన కాలం నుండి ఉపయోగించబడింది. ఇది సన్ బర్న్స్, మొదటి మరియు రెండవ డిగ్రీ కాలిన గాయాలలో కూడా ఉపయోగించవచ్చు.

3. దంత ఫలకాన్ని నివారిస్తుంది: దంత క్షయం, చిగుళ్ల నోటి ఇన్ఫెక్షన్ల నుండి బయటపడటానికి ఉత్తమమైన మార్గాలలో ఒకటి, దంతాలపై బ్యాక్టీరియా బయోఫిల్మ్ అయిన ఫలకం ఏర్పడటాన్ని నివారించడం. దంత ఫలకం యొక్క సమస్యలను తగ్గించడంలో కలబంద ప్రభావవంతంగా ఉంటుంది.

4. క్యాన్సర్ పుండ్ల చికిత్సలో సహాయాలు: నోటి పూతలు లేదా క్యాన్సర్ పుండ్ల చికిత్స లో కలబంద జెల్ వాడతారు. కలబంద జెల్ క్యాన్సర్ పుండ్ల యొక్క వైద్యం ప్రక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుందని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి.

5. మలబద్దకాన్ని తగ్గిస్తుంది: కలబంద యొక్క రబ్బరు పాలు మలబద్ధకం చికిత్సలో ప్రయోజనకరంగా ఉంది. రబ్బరు పాలు ఆకు చర్మం క్రింద అంటుకునే పసుపు అవశేషాలు మరియు అలోయిన్ మరియు బార్బలోయిన్‌లను కలిగి ఉంటాయి, ఇది సమర్థవంతమైన రబ్బరు ప్రభావాన్ని అందిస్తుంది.

6. చర్మం ముడుతలు ఏర్పడకుండా నిరోధిస్తుంది: కలబంద జెల్ వృద్ధాప్య ప్రక్రియను మందగించడంలో సహాయపడుతుంది. కలబంద జెల్ను క్రమం తప్పకుండా ఉపయోగించడం కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది మరియు క్రమం తప్పకుండా ఉపయోగించిన మూడు నెలల్లో చర్మ స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుంది.

7. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది: కలబందను డయాబెటిస్‌కు సంప్రదాయ నివారణగా ఉపయోగిస్తారు. కలబంద ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచడంలో అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇది టైప్ 2 డయాబెటిస్తో బాధపడుతున్న అనేక జంతువులలో మరియు మానవులలో ఉపయోగించబడింది మరియు ఫలితాలు దీనిని ప్రత్యామ్నాయ చికిత్సా ఎంపికగా పరిగణించేంతగా ఆకట్టుకుంటాయి.

ఈ ప్రయోజనాలతో పాటు, కలబంద రసం బరువు నిర్వహణ యొక్క స్థిరమైన మార్గంగా పరిగణించబడుతుంది, ఇది ప్రపంచవ్యాప్తంగా అధిక బరువు ఉన్నవారిని బాగా ఇష్టపడే ఎంపికగా మారింది.



### నేడు లష్కర్ గూడ గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి రాక

#### సభాస్థలి ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు

రంగారెడ్డిసీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఇబ్రహీంపట్నం నియోజికవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడ గ్రామానికి రానున్నారు. గౌడ కులస్థులకు భద్రతగా "కాటమయ్య రక్షణ కవచం" లను అందచేస్తారు. తరువాత వారితో కలిసి సహంపక్తి భోజనం చేస్తారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా కల్లు గీత కార్మికులకు భద్రత విషయంలో వారికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో ఏర్పాటు చేసిన భద్రత పరికరాలను అయన పంపిణీ చేస్తారు.ఈ సందర్భంగా సీఎం కార్యక్రమ ఏర్పాట్లను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక గారు పర్యవేక్షించారు. .నియోజికవర్గం లోని కల్లు గీత కార్మకుల సోదరుల భద్రత విషయంలో ప్రజా ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ కార్యక్రమం ఏర్పాటుచేసిందని గౌడ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు ఇచ్చారు..ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనంత రెడ్డి..ఎల్బీ నగర్ డీసీపి చల్లా ప్రవీణ్ కుమార్..ట్రాఫిక్ ఏసీపీ నవీన్ రెడ్డి తో పాటు ఎక్సైజ్ అధికారులు..పోలీస్ రెవెన్యూ అధికారులు...గౌడ సంఘం పెద్దలు..కాంగ్రేస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

### సూసైడ్ అటెంప్ట్‌లో లావణ్య



హైదరాబాద్, జూలై 13, టుడు రాజ్‌తరుణ్ ప్రేమ కేసులో లావణ్య పెట్టిన మెసేజ్ సంచలనంగా మారుతోంది. చచ్చిపోతున్నానంటూ ఓవైపు లాయర్‌కు మెసేజ్ చేసిన ఆమె... డయల్ 100కు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పారు. తన చావుకు రాజ్‌తరుణ్, మాల్వీ ఫ్యామిలీయే కారణమని చెప్పారు. నటుడు రాజ్‌తరుణ్ లావణ్య కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఇప్పుడు లావణ్య పెట్టిన మెసేజ్ అందర్నీ షాక్‌కి గురి చేస్తోంది. తాను చచ్చిపోతున్నానంటూ లాయర్, పోలీసులకు ఒకేసారి సమాచారం ఇచ్చిన లావణ్య టెన్షన్ పెట్టారు. ముందు లాయర్‌తో కేసు విషయంలో చాటింగ్ చేస్తూ తాను వెళ్లిపోతున్నానంటూ మెసేజ్ చేశారు.రాజ్‌తరుణ్ లేకుండా తాను జీవించలేనని మెసేజ్ చేసిన లావణ్య ఈ లోకం నుంచి వెళ్లిపోతున్నానంటూ చెప్పుకొచ్చారు. ఆ మెసేజ్ చూసిన లాయర్ షాక్ అయి వెంటనేపోలీసులు సమాచారం ఇచ్చారు. ఇంతలో డయల్ 112 నుంచి కూడా నార్సింగ్ పోలీసులకు మరో సమాచారం వచ్చింది.తన మెసేజ్‌లో లావణ్య ఏం చెప్పారంటే..."నేను రాజ్ తరుణ్ భార్య లావణ్యని. నన్ను క్షమించండి. నా కోసం ఉన్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. నేనూ ఏంటో తెలిసిన జనం నన్ను తప్పు అన్నారు. తెలియని మనుషులు నాకోసం సహాయం చేశారు. రాజ్ లేని జీవితం నేను ఉండలేను. బ్రతకలేను. ఈ ప్రపంచంలో నేను ఉండలేను. నేను అన్నీ కోల్పోయాను. నేను వ్యవస్థను నమ్మాను కానీ నేను విఫలమయ్యాను. నేను మోసపోయాను. మైండ్ గేమ్‌లు, గాసిప్స్‌తో విసిగిపోయారు. నేను ఇందులో గెలవకపోవచ్చు కానీ నేను ఇప్పటికీ దేవుణ్ణి నమ్ముతాను నాకు ఇలా చేసిన వ్యక్తులను కచ్చితంగా దేవుడు చూస్తాడు. మస్తాన్ కేసు తర్వాత ప్రతిదీ ప్లాన్ ప్రకారంతో నాతో ఆడారు. నేను మాల్వీ మల్హోత్రాని అభ్యర్థించి, వేడుకున్న పట్టించుకోలేదు. మాకూ తిన్నడానికీ తిండి లేదూ అని అడుక్కుంది అంటూ ఎంజాయ్ చేస్తున్నారు.

రాజ్ పేరెంట్స్ కూడా ఒక ముఖ్య కారణం. రాజ్ మారిపోయాడు. అతను నా చావు కోరుకున్నాడు. నా చావుకు మాల్వీ మల్హోత్రా ప్రధాన కారణం. నా కుటుంబ సభ్యులకు, దిలీప్ కల్యాణ్‌కి మీడియాకు నా హృదయపూర్వక క్షమాపణలు. నన్ను క్షమించండి. అంటూ లావణ్య మెసేజ్ చేశారు. డయల్ 112కు ఫోన్ చేసిన లావణ్య... తాను చనిపోతున్నట్టు చెప్పారు. రాజ్‌తరుణ్ లేని జీవితాన్ని ఊహించుకోలేనని అన్నారు. తన చావుకు రాజ్‌తరుణ్ ఫ్యామిలీతోపాటు హీరోయిన్ మాల్వీ మల్హోత్రా ఫ్యామిలీ కారణమని పోలీసులకు చెప్పారు. ఈ సమాచారంతో పోలీసులు పరుగులు పెట్టారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానం కార్యవర్గ ప్రమాణ స్వీకారం.



**అక్షరజేత, దేవరకొండ టౌన్**దేవరకొండలోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయ నూతన కార్యవర్గం గౌరవాధ్యక్షులు గురుస్వామి చిలువేరు చంద్రమౌళి అధ్యక్షతన శనివారం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి గోవర్ధన చార్యులు ఆశీర్వచన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షులు పెండ్కర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతి కార్యవర్గ సమావేశంలో కార్యవర్గ సభ్యులందరూ పాల్గొంటూ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.అయ్యప్ప స్వామి దేవస్థానం కార్యవర్గ ప్రమాణ స్వీకారందేవరకొండలోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయ నూతన కార్యవర్గం గౌరవాధ్యక్షులు గురుస్వామి చిలువేరు చంద్రమౌళి అధ్యక్షతన శనివారం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి గోవర్ధన చార్యులు ఆశీర్వచన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షులు పెండ్కర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతి కార్యవర్గ సమావేశంలో కార్యవర్గ సభ్యులందరూ పాల్గొంటూ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

## దేవరకొండ రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే డీలర్ షిప్ రద్దు చేస్తాం.



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుండి బియ్యం కొనుగోలు చేస్తే కేసులు నమోదు చేసి డీలర్ షిప్ రద్దు చేస్తామని సివిల్ సప్లై డిటి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శనివారం దేవరకొండలో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. రమేష్ అనే వ్యక్తి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి చారకొండకు తరలిస్తున్నట్లు డిటి తెలిపారు. కార్డుదారులు బియ్యన్ని విక్రయిస్తే కార్డులు రద్దు చేస్తామన్నారు.

## బీఎస్పీ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జిగా సాలే. రామారావు



**అక్షరవిజేత కోదాడ**కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గా సాలే. రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం కోదాడ పట్టణంలో జరిగిన బి ఎస్ పి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి స్టాలిన్ అంబేద్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు అందరి అభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్షులు పగిడిమర్రి. బాబురావు ఆదేశాలతో సాలే. రామారావును కోదాడ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాలే. రామారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు చింతల. రమేష్,మోతే మండల ఇన్చార్జి కాంపాటి. వీరస్వామి,షేక్. హుస్సేన్, శ్రీనివాస చారి,అంజిరెడ్డి, దుర్గారెడ్డి,వేముల. నాగేశ్వరరావు,నాగ, సక్రు తదితరులు పాల్గొన్నారు

# ఏడుపాయల వనదుర్గాభవాని మాతను దర్శించుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



**అక్షరవిజేత, పాపన్నపేట**శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారిని శనివారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి శశిధర్ రెడ్డి కుంకుమార్చన,తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు అమ్మావారి ఆశీర్వాదాలను,తీర్థప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారి సన్నిధిలో శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఏడు పాయల దినదినాభివృద్ధి అభివృద్ధి చెందుతూ ఎల్లలు దాటేలా అమ్మవారు భక్తులను ఆకర్షిస్తోందన్నారు. స్వయంభువుగా వెలసిన ఏడు పాయల మహిమాన్వితమైన క్షేతంగా భక్తులను అలరారిస్తోందన్నారు. ప్రస్తుతం ప్రతిరోజు వేలాదిగా తరలివస్తున్న భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు కనీస మౌలిక వసతుల సదుపాయాల కల్పన చర్యలు ప్రభుత్వం తీసుకోవాల్సిందిగా శశిధర్ రెడ్డి సూచించారు. తాను మెదక్ శాసనసభ్యులు ఉన్న కాలంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కృషితో ఏడుపాయలను పర్యాటక ప్రాంతంగా గుర్తించి, రాష్ట్ర ఉత్సవంగా ప్రభుత్వం చే ప్రకటింపజేసిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇండియా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఏడుపాయల్లో హరిత రెస్టారెంట్ నెలకొల్పామన్నారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, ఆలయ అభివృద్ధికి కృషి చేసిన విషయాన్ని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలకులు భక్తుల సమస్యలను పరిష్కరించే దిశగా ఏడుపాయల్లో పెద్ద ఎత్తున భక్తుల విడిది కోసం కాటేజీల నిర్మాణానికి కృషి చేయాలని శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ వ్యవసాయపరంగా రైతులు తదితరులు అందరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ అందరిని సుభిక్షంగా ఉండేలా వనదుర్గాదేవి అమ్మవారు ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు శశిధర్ రెడ్డి తెలిపారు.శశిధర్ రెడ్డి వెంట కొత్తపల్లి రైతు సేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ ఎం వెంకోబా, టిఆర్ఎస్ పార్టీ నాయకులు దుర్గాదాస్ తదితరులు ఉన్నారు.

## న్యాయం చేయాలని జనసేన పార్టీని ఆశ్రయించిన బాధితులు

**అక్షర విజేత: చిగురుమామిడి :**
చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన దుస్స భారతి వారి కుటుంబ సభ్యులు కలిసి శనివారం హుస్నాబాద్ లోని జనసేన పార్టీని ఆశ్రయించారు.న్యాయం చెయ్యాలని ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. భాదితురాలు మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన దుస్స గౌరీ శంకర్ తమ వ్యవసాయ పొలాన్ని దున్ననీయకుండా అడ్డుపడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ కుటుంబాన్ని నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని గ్రామంలో మాకు ఎవరు సహకరించవద్దని ఒకవేళ సహకరిస్తే వారికి తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు.చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో పలుమార్లు పిర్యాదు ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల అండ దండలతో పోలీస్ స్టేషన్లో న్యాయం జరగకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. జనసేన పార్టీ వల్ల తమకు న్యాయం జరుగుతుందనే ఆశతో వారిని ఆశ్రయించామని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి తగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ దుస్స భారతి కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలుస్తామని వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**అక్షర విజేత: చిగురుమామిడి :**ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మండలంలోని 17 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మండలంలోని 17 గ్రామాలకు చెందిన 58 మంది లబ్ధిదారులకు 10 లక్షల 61వేల 500 రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. కొండాపూర్, నవాబుపేట, గాగిరెడ్డిపల్లె, ఇందుర్తి, ఓగులాపూర్, రామంచ, ముదిమాణిక్యం, చిన్న ముల్కనూర్, సీతారాంపూర్, లంబాడిపల్లె గ్రామాలకు చెందిన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో తమను ఆదుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్ జిల్లా అధికార ప్రతినిధులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, ఐరెడ్డి సత్యనారాయణ,మండల ఉప అధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంతాల మైపాల్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు రెడ్డి యాదగిరి,సోషల్ మీడియా మండల కన్వీనర్ బోయిని వేణుగోపాల్, అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి లాంటి మత్తు పదార్థాలను కనిపెట్టడానికి పోలీస్ జాగిలాలతో తనిఖీలు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

**అక్షర విజేత కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు,రైల్వే స్టేషన్లు,వ్యాపార సముదాయాలలో నిత్యం పోలీస్ జాగిలాలతో తనిఖీలు చేపడుతున్న జిల్లా పోలీసులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు నిషేధిత గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన రెండు పోలీస్ జాగిలాలతో జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు,రైల్వే స్టేషన్లు మరియు వ్యాపార సముదాయాలలో నిత్యం తనిఖీలు చేపట్టడం జరుగుతుంది.జిల్లా డాగ్ స్క్వాడ్ లోని పోలీస్ జాగిలాలైన రీనా,గ్రేసీలు నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణను పొందడం జరిగింది.గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను కనిపెట్టడంలో ఈ రెండు జాగిలాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలియజేశారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తూ,అక్రమార్జనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకోవడానికి వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో కూడా వారిని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ,విక్రయిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు,



# దుర్గాపురం బైపాస్ నుండి బండపాలెం బ్రిడ్జి వరకు సర్వీస్ రోడ్డు నిర్మించాలి.

**సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రైతులకు తీవ్ర ఇబ్బంది.**

అక్షరవిజేత కోదాడకోదాడ పట్టణ పరిదిలోని తమ్మర,బండపాలెం,అల్వాలపురం, అశోక్ నగర్,దుర్గాపురం గ్రామాల పరిధిలోని రైతులందరు బైపాస్ రోడ్డుకు అక్కడ పంట పండించుకునే రైతులు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ రైతులు అయినప్పటికీ పొలాలకు మంచి రేటు వస్తుందని బైపాస్ రోడ్డుకి వారి పొలాలను తక్కువ రేట్ కి త్యాగం చేస్తే అదే రైతులు వారి పొలాలకు వెళ్లడానికి ఈరోజు సర్వీసులు రోడ్డు లేకపోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని శుక్రవారం సాయంత్రం హైదరాబాదులో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్,ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి,ఎంపీ రఘునందన్ రావు లను వారి కార్యాలయంలో కోదాడ రైతులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దుర్గాపురం బైపాస్ నుండి ఖమ్మం రోడ్డు వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు మా యొక్క రైతుల పొలాలలో నుండి వెళ్లినది అదే రైతులకు ఈ రోజు సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు





విన్నవించుకున్నా వారు పరిశీలిస్తామని చెబుతున్నారు కానీ ఫలితం శూన్యం అని అన్నారు.ఇక్కడ సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన రైతులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్నదని అన్నారు.జాతీయ రహదారి నెం.365%ూ% తమ్మర,బండపాలెం,అల్వాలపురం గ్రామాల నుంచి వెళ్తున్నది.మా గ్రామాల వద్ద జాతీయ రహదారికి సర్వీస్ రోడ్డు నిర్మాణము చేయకపోవడం వలన మా వ్యవసాయ భూములకు రాకపోకలు సాగించాలంటే కష్టముగా ఉన్నది.మా గ్రామాల వద్ద సర్వీస్ రోడ్డు ఏర్పాటుచేస్తే మా ఇళ్ళ నుంచి వ్యవసాయ భూముల వద్దకు రాకపోకలు సాగించేందుకు సౌకర్యవంతంగా ఉంటుంది.సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన మేము 5 నుంచి 6 కిలోమీటర్లు తిరిగిరావాల్సి వస్తుంది. కావున కేంద్ర మంత్రులు మా యొక్క వినతి పత్రాన్ని పరిశీలించి మాకు సర్వీస్ రోడ్డు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పోతురాజు హరికృష్ణ,గొట్టేముక్కుల కోటి నారాయణ,వేముల దాసు,అలవాల నాగేశ్వరరావు, పోతురాజు కోటయ్య,పసుపులేటి గోవిందు,కంబాల అప్పారావు,సన్నె రామకృష్ణ,బిజెపి కోదాడ నియోజకవర్గం కన్వీనర్ కనగాల నారాయణ,నూనె సులోచన,ఎం వెంకటేష్ బాబు తదితర రైతులు పాల్గొన్నారు.

# మొహరం, పీర్ల పండుగ కు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

**మహేశ్వరం సిఐ సిహెచ్ వెంకటేశ్వర్లు కి వినతి పత్రం ఇచ్చిన నియోజవర్గం అధ్యక్షుడు అబ్దుల్ సమీర్**

అక్షర విజేత మహేశ్వరంమొహర్రం పీర్ల పండుగ కు పోలీసు బందోబస్తు కల్పించాలని మహేశ్వరం సిఐ కి వినతి పత్రం ఇచ్చిన మైనార్టీ సోదరులుతేదీ 13 జూలై 2024 శనివారం మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ వెంకటేశ్వర్లు కి మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ సమీర్, ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈనెల 16 17 తేదీల జరిగే మొహర్రం పీర్ల పండుగ కు బందోబస్తు కల్పించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్య తీసుకోవాలని పోలీసు వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మొహర్రం పీర్ల పండుగ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ జలాలుద్దీన్ . మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా . బిఆర్ఎస్ మహేశ్వరం పట్టణ శాఖ ఉపాధ్యక్షులు షేక్ అహ్మద్ . మొహరం పీర్ల పండుగ ఉత్సవ కమిటీ సభ్యులు మహమ్మద్ హబీబుద్దీన్ . మొహమ్మద్ సలీం మమ్మద్ మతిన్ తదితరులు పాల్గొన్నారు.




# కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజల కొరకై ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిభిరం ...

ఈనెల (జూన్)19 నుండి 27 వరకు వెల్దండ మండలం కేంద్రంలోని %ూఎ=% ఫంక్షన్ హాల్ నందు ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటు...ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిగారిచే...ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ...ఈరోజు వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బిసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ...కల్వకుర్తి ప్రాంత ప్రజలు అందరూ ఈనెల 19 నుండి 27 వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు,కంటి శు క్లాలకు సంబంధించిన సర్జరీలు కూడా చేయబడును అని ఈ కంటి వైద్య శిభిరం వెల్దండ మండల కేంద్రంలోని %ూఎ=% ఫంక్షన్ హాల్ నందు (వెల్దండ,కల్వకుర్తి మెయిన్ రోడ్డు) నిర్వహిస్తున్నమని,నియోజక వర్గ ప్రజలు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు...ఈ



కార్యక్రమంలో...ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి గారు కూడా పాల్గొనడం జరిగింది...వీరితో పాటు...యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్,బీసీ సెల్ నాయకులు సైదులు,ఎస్సీ సెల్ నాయకులు శేఖర్,యువజన కాంగ్రెస్ నాయకులు బాలరాజు,అంజి,మరియుమాజి సర్పంచ్ లు పంతుల,లక్ష్మణ్ నాయక్,నరేందర్ గౌడ్,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,వెంకట్ నాయక్,వెంకట్రాం,యాదగిరి,జయంత్ రెడ్డి,గణ్య నాయక్, నగేష్, నారాయణ, ఉపేందర్, అల్లజీ, మల్లేష్,వెంకటేష్,లక్ష్మణ్,శ్రీను,రఘు,రాజు, మల్లయ్య,కొండల్ యాదవ్,రమేష్ నాయక్ లతో పాటు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు అమలు చేయాలి బత్తుల



అక్షర విజేత బూర్గంపాడు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు. మాట్లాడుతూ, డిసెంబర్ జనవరి నెలలోప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో విద్యుత్తు జీరో బిల్లు 200 వరకు కాల్చిన వారికి జీరో బిల్లుకు చేసుకోండి దరఖాస్తు చెప్పిన ప్రభుత్వం 200 వరకు వాడుకునే వారికి ఫ్రీగా కరెంటు అన్నారు.
గ్యాస్ సబ్సిడీ 500కే ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రజాపాలనలో పెట్టుకున్న దరఖాస్తులు నూటికి 30% మంది ఆన్లైన్లో సక్రమంగా అధికారులు చేయకపోవడం వల్ల బూర్గంపాడు ఎంపీడీవో ఆఫీస్ కు రోజు ప్రజలు తిరుగలేని పరిస్థితి ఆటో చార్జీలు పెట్టుకొని రోజు తిరుగుతున్న ప్రజలు.ప్రజాపాలనలో ఆన్లైన్ చేసిన యాప్ మళ్లీ అధికారులకు వస్తేనే కొత్తవి అదే విధంగా ప్రజా పాలనలో గ్యాస్ కరెంటు ఆన్లైన్లో కానీ వాటికి చేసే అవకాశం ఉంటుంది అని చెప్పిన అధికారులు.ప్రభుత్వం వెంటనే అప్డేట్ డౌన్లోడ్ యాప్ అమలు చేయాలని.500 గ్యాస్ సబ్సిడీ కస్టమర్లకు ఉండే విధంగా చూడాలని కోరారు బ్యాంకులో సబ్సిడీ డబ్బులు పడట్లేదు అని ప్రజలు ఇబ్బందులకి గురవుతున్నారని.ప్రభుత్వాన్ని కోరారు,

## *21 న సికింద్రాబాద్ బోనాల ఉత్సవాలు....*

**మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

సికింద్రాబాద్సికింద్రాబాద్ లోని మహంకాళి ఆలయం వద్ద ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ శనివారం అధికారులతో కలిసి పర్యటించారు.తలసాని మాట్లాడుతూ ఈ నెల 21న బోనాలు, 22 న రంగం ( భవిష్యవాణి) జరుగుతాయి. అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాదిమంది భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేసాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పండుగగా కేసీఆర్ ప్రకటించారు. దాంతో దేశ వ్యాప్తంగా బోనాల ఉత్సవాల విశిష్టత మరింత పెరిగింది. అందరి భాగస్వామ్యం తో అత్యంత ఘనంగా బోనాల ఉత్సవాలు. జరుగుతాయని అన్నారు.

## *బిల్డింగ్ పై నుంచి దూకిన యువతి*

హైదరాబాద్, జూలై 13 నగరంలో శనివారం తీవ్ర విషాదం జరిగింది. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువతి అపార్ట్‌మెంట్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానిక జనప్రియ అపార్ట్‌మెంట్ భవనం పైనుంచి శృతి (25) అనే యువతి దూకింది. వెంటనే గమనించిన స్థానికులు ఆమెను మియాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. డిప్రెషన్ కారణంగా యువతి బలవన్మరణానికి పాల్పడి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారు.అటు, నిజామాబాద్ జిల్లాలోని ఓ హోంగార్డు శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎల్లమ్మగుట్టకు చెందిన సంపత్ (43) హోంగార్డుగా పని చేస్తున్నాడు. రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. హోంగార్డు ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. అలాగే, ఇందల్వాయి రైల్వే స్టేషన్ వద్ద రెండు మృతదేహాలు కలకలం రేపాయి. రైల్వే ట్రాక్ పక్కన డ్రైనేజీలో ఈ మృతదేహాలను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రైలు నుంచి జారిపడి మృతి చెంది ఉంటారని భావిస్తున్నారు.మరోవైపు, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం టీజీ పల్లి వద్ద శనివారం రోడ్డు ప్రమాదం సంభవించింది. చెట్టును కారు ఢీకొన్న ఘటనలో ఓ బాలుడు మృతి చెందగా.. కారు డ్రైవింగ్ చేస్తోన్న యువకుడు సహా మరో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అటు, వరంగల్ మామునూరులో జ్యోతిబాపూలే పాఠశాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ హోంగార్డు ప్రాణాలు కోల్పోయాడు. గుర్తు తెలియని వాహనం ఢీకొని హోంగార్డు సుదాకర్ మృతి చెందారు. పీఎస్‌లో విధులకు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### దేశంలో ఎక్కడా లేనివిధంగా మర్డర్ కేసులో రెండుసార్లు మీడియా సమావేశం ఏర్పాటు చేసిన పోలీసులు

**షాద్ నగర్**ఎక్కడైనా ఓ కేసులో పోలీసులు ఒకేసారి ప్రెస్ మీట్ పెడతారు అది చిన్న పెద్ద మీడియా చానల్స్ పత్రికల తేడా లేకుండా అందరూ పత్రిక విలేకరులను కలుపుకొని మీడియా సమావేశం ఏర్పాటు చేస్తారు కానీ సైబరాబాద్ పరిధిలోని షాద్ నగర్ ఏసిపి కార్యాలయంలో హత్య జరిగిన కమ్మరి కృష్ణ కేసులో పోలీసులు రెండుసార్లు మీడియా సమావేశం నిర్వహించారు మీడియా రంగంలో చిన్న పెద్ద పత్రికలు మీడియా ఛానల్స్ అనేవి ఏవి పెద్దగా ఎక్కడ కనిపించవు ఒక్కో సమయంలో చిన్న పత్రికలు చిన్న చానల్స్ సైతం అవినీతి అక్రమాలను వెలుగులోకి తెస్తాయి ఏ పత్రిక ఏ చానల్స్ విలువ వాటికి ఉంటుంది కానీ ఇవేవీ పట్టించుకోని పోలీసులు చిన్న పెద్ద చానల్స్ పత్రికలు అంటూ తేడా చూపిస్తూ రెండుసార్లు మీడియా సమావేశం ఏర్పాటు చేయడంపై కొందరు విలేకరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

### నెక్స్ ఎవరు..?

**హైదరాబాద్** బీఆర్ఎస్ పార్టీలో ముగ్గురు నలుగురు తప్ప మిగతా అందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరతారని రేవంత్ రెడ్డి త్వరలో మరో సిక్స్ కొట్టబోతున్నాడని కాంగ్రెస్ పార్టీలోని కీలక నేతలు చెప్పిన విషయం తెలిసిందే. ఈ సిక్స్ లో గంటల వ్యవధిలోనే ఇద్దరు ఎమ్మెల్యేలు జాయిన్ అవ్వగా.. తదుపరి పార్టీలోకి చేరబోయే ఎమ్మెల్యే ఎవరా..? అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఫామ్ హౌజ్ కి పిలిచి చెప్పినా పార్టీ నేతలు మాట వినకుండా బీఆర్ఎస్ ను వీడుతుండటంతో బీఆర్ఎస్ అధినేత దిక్కు తోచని స్థితిలో ఉన్నారని పార్టీ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయిఫిరాయింపులు ఇలాగే కొనసాగితే తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఉనికి కష్టంగా మారే అవకాశం ఉందని పార్టీ క్యాడర్ లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ఈ పేటకు ఏమైంది ?

**అభివృద్ధికి నోచుకోని అశ్వారావుపేట**

**సెంట్రల్ లైటింగ్ పనులకు తీసిన**

**గోతులతో ట్రాఫిక్ కి అంతరాయం**

**ఈ ప్రభుత్వంలోనైనా సెంట్రల్ లైటింగ్ పూర్తి**

**అయ్యేనా మండల ప్రజలు కోరిక తీరేనా**

**అడ్డు అదుపు లేని నిర్లక్ష్యం**

**పట్టించుకోని అధికార గణం**



**అక్షర విజేత అశ్వారావుపేట** అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట పట్టణానికి సెంట్రల్ లైటింగ్ వస్తుందంటే సంబరపడ్డ అశ్వారావుపేట ప్రజానీకానికి సెంట్రల్ లైటింగ్ వచ్చుడెమో కానీ ఆ పేరుతో అశ్వారావుపేట ప్రజల అసౌకర్యానికి గురి చేస్తున్నారని విమర్శలు అనేకం వినిపిస్తున్నాయి. ఎన్నికల ముందు ఆనాడు బి.ఆర్.ఎస్ పార్టీ హడావిడిగా మొదలుపెట్టిన సెంట్రల్ లైటింగ్ పనులకు పలుమార్లు బ్రేకులు పడుతూ నడుస్తు మధ్యలో ఆగిపోవడంతో ఈ సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పూర్తవుతుందో కాదో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనికి తోడు కాంట్రాక్టర్ల నిర్లక్ష్య ధోరణి, అధికారులు పట్టించుకోకపోవడంతో ఇస్తారాజ్యంగా పనులు జరిగి సగంలో ఆగిపోయాయని. రోడ్డుకు ఇరువైపులా తీసిన కందకాలవలన వ్యాపారస్తులు భారీ లారీ వాహనాలను సైతం.నడిరోడ్డుపై ఆపి అన్లోడింగ్ చేపించుకోవటం వలన.పాదచారులు వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నామని. ఎంత ట్రాఫిక్ జామ్ అయినా పోలీసు అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం.? అని పలువురు ఆరోపిస్తున్నారు. భద్రాచలం రోడ్డులో దొంతుకుంట చెరువు నుండి వెళ్లే కాలవపై నిర్మించిన కల్వర్టు కు, రోడ్డుకు ఇరువైపులా తవ్విన ప్రదేశంలో నాణ్యమైన మట్టి, గ్రావెల్ నింపాల్సి ఉండగా చెత్తా చెదారంతో నిండిన నిరుపేయంగా పడిన డంపింగ్ మట్టిని సేకరించి కల్వర్టుకు అటూ ఇటూ నింపారు. దీంతో స్థానికులు ఇదేమి సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు అంటూ తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. కల్వర్టు నిర్మాణ పనుల్లో నాసిరకం మట్టిని వాడకూడదని, నాణ్యమైన గ్రావెల్ మాత్రమే వాడాలనే నిబంధనలు ఉన్నాయని, కానీ సదరు కాంట్రాక్టర్లు అవి ఏమీ పట్టించుకోకుండా ఏదో ఒకటి నింపేసి చేతులు దులుపుకుందామని చూస్తున్నారని, ఇటువంటి వాటిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సెంట్రల్ లైటింగ్ నిర్వహణపై ఆర్ అండ్ బి అధికారులు అశ్వారావుపేట ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. స్వర్వతో ముందుగాడ్రైనేజీ పనులు ప్రారంభించారు. అధికారులు ఈ పనుల్లో నాణ్యత ఎంతవరకు ఉంటుందో చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు, అక్షర విజేత రిపోర్టర్ ఆర్ అండ్ బి ఏ ఈని శారవాణి ద్వారా వివరణ అడగ్గా సెంట్రల్ లైటింగ్ పనులు ప్రభుత్వం మారడం వలన ఆలస్యం అయిందని ఈ మధ్యకాలంలోనే మొదలు పెట్టాము త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు,

# రీల్స్ చూస్తూ స్టాఫ్ నర్సు నిర్లక్ష్యం...పురిటి బిడ్డ మృతి

**తల్లాడ ఆరోగ్య కేంద్రంలో ఘటన**

**డాక్టర్ కుర్చీలో స్టాఫ్ నర్స్ కుమారుడు**

**చోద్యం చూస్తున్న డాక్టర్.**

**అక్షర విజేత తల్లాడ:**ఓ తల్లి నవ మాసాలు తన గర్భంలో పెంచుకున్న పసి బాలుడుని నిర్లక్ష్యపు వైద్యం బలిగొంది. నొప్పులతో పురుడు పోసుకోవాల్సిన గర్భిణీకి సగం డెలివరీ చేసి వైద్యుడు, సిబ్బంది చేతులెత్తేశారు.దీంతో అభం శుభం తెలియని ముక్కు పచ్చలారని బాలుడు ఉమ్మనీరు తాగి మృతి చెందాడు. ఈ ఘటనపై గర్భిణీ బంధువులు వైద్యుడిని నిలదీయగా పురుడు పోసే సమయంలో చిన్నారులు చనిపోవడం సహజమని చెప్పటం విశేషం. ఖమ్మం జిల్లా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటు చేసుకున్న ఈ హృదయ విదారక సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన గర్భిణీ మహిళ దడిపల్లి లావణ్య తనకు డెలివరీ డేట్ కావడంతో శుక్రవారం ఉదయం 10 గంటలకు తల్లాడ లోని పీహెచ్‌సీకి వెళ్ళింది. అయితే తల్లాడ పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ రత్న మనోహర్ శుక్రవారం తన విధులకు సెలవు పెట్టారు. దీంతో అన్నారుగూడెం పల్లె దవాఖాన వైద్యుడు వై గోపి తల్లాడ పీహెచ్సీలో ఇన్చార్జి బాధ్యతలు నిర్వహించారు. గర్భిణీ లావణ్యకు శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో పురిటి నొప్పులు వచ్చాయి. ఆ సమయంలో లావణ్య భర్త అశోక్ స్టాఫ్ నర్స్ కళావతి వద్దకు వెళ్లి విషయాన్ని చెప్పాడు.

అయితే సెల్ ఫోన్‌లో రీల్స్ చూసుకుంటున్న కళావతి పురిటి నొప్పులు అలానే వస్తాయని, మరో రెండు గంటలు నొప్పులు రావాల్సి ఉంటుందని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పింది. గర్భిణీ మహిళకు పురిటి నొప్పులు వస్తుంటే సెల్ ఫోన్‌లో రీల్స్ చూసుకుంటూ స్టాఫ్ నర్స్ నిర్లక్ష్యంగా వ్యవహరించి కాలయాపన చేశారని బాధితుడు ఆరోపించారు. ఆ తర్వాత అన్నారుగూడెం నుంచి తల్లాడ పీహెచ్‌సీకి వచ్చిన వైద్యుడు గోపి తమ సిబ్బందితో కలిసి లావణ్యకు డెలివరీ చేసేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో బాలుని తలభాగం కొంతమేరకే బయటకు వచ్చింది. మిగిలిన భాగం బాలుడు బయటికి రాకపోవడంతో పాటు లావణ్య పల్స్ రేటు పడిపోయింది. దీంతో వెంటనే వైద్యుడు గోపి సగం పురుడు పోసిన మహిళను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆమె బంధువులకు తెలిపాడు. దీంతో గర్భిణీ మహిళ భర్త అశోక్ తో పాటు వారి బంధువులు ఆసుపత్రిలో



ఆందోళన చేశారు. అదే సమయంలో పీహెచ్‌సీ పక్కనే ఉన్న 108 వాహనంలో ప్రమాదకరంగా ఉన్న గర్భిణీ మహిళను ఖమ్మం తరలించాలని ఆ సిబ్బందిని లావణ్య బంధువులు వేడుకున్నారు. అయితే 108 వాహన సిబ్బంది ఇది క్రిటికల్ కేస్ అని తాము



తీసుక పోలేమని చేతులెత్తేయటం గమనార్హం.

గర్భిణీ మహిళ బంధువులు ఆందోళన చేస్తుండటంతో వైద్యుడు వై గోపి సగభాగం బయటికి వచ్చిన బాలుడిని బలవంతంగా బయటికి తీశారు. అప్పటికే ఉమ్మనీరు తాగిన బాలుడు మృతి చెందాడు. అనంతరం అపస్మారక స్థితికి వెళ్లిన లావణ్యను ఆమె భర్త బంధువులు దిక్కు తోచని స్థితిలో కారులో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే డాక్టర్ నిర్లక్ష్యపు వ్యవహారంపై బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ సమయంలో డాక్టర్ గోపి మాట్లాడుతూ తాను చాలా డెలివరీలు చేశానని, చిన్నారులు ఇలా చనిపోవడం సహజమని చెప్పటం విశేషం. ఇదిలా ఉంటే లావణ్య కుటుంబ సభ్యులు ఆందోళన చేసే సమయంలో స్టాఫ్ నర్స్ కళావతి కుమారుడు మండల వైద్యాధికారి కుర్చీలో కూర్చొని హల్‌చల్ చేయటం విశేషం.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేపించుకోవాలని ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తమ గ్రామానికి వచ్చి బలవంతం చేయటం వల్లే తల్లాడ పీహెచ్‌సీకి గర్భిణీ మహిళ లావణ్య వెళ్ళింది. ఆమె అంతకు ముందు వరకు వైరాలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంది. ఇదిలా ఉంటే ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, బాధిత మహిళ బంధువులుతో శనివారం చర్చలు జరిపారు. ప్రస్తుతం ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లావణ్య వైద్య ఖర్చులు భరించటంతో పాటు మరో రూ.10 వేలను నష్టపరిహారంగా ఇచ్చేందుకు వైద్యుడు అంగీకరించటంతో ఈ వ్యవహారం సద్దుమణిగింది. ఏది ఏమైనా ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు జరగటంతో ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజల్లో పూర్తిగా నమ్మకం సన్నగిల్లుతోంది. ఇది మొదటిసారి కాదని ఇది మూడోసారి ఇంతటి నిర్లక్ష్యానికి ఈ నర్సు కారణమని ప్రజలు తెలియజేశారు. ఇంత జరిగిన నర్సుపై చర్యలు ఎందుకు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన నర్సు పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అని ప్రజలు వేచి చూస్తున్నారు.

డాక్టర్ కుర్చీలో కూర్చున్న స్టాఫ్ నర్స్ కొడుకు చోద్యం చూస్తున్న డాక్టర్

# ఐఏఎస్ పూజా... సర్వీస్ నుంచి తొలగింపు



**ముంబై, జూలై 13,** ట్రెయినీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ వ్యవహారంలో కొత్త విషయాలు వెలుగులో చూస్తున్నాయి. పూజా ఖేద్కర్ కుటుంబసభ్యులు కూడా గతంలో అనేక అక్రమాలకు పాల్పడినట్టు తెలుస్తోంది. ఆమె తల్లి మనోరమ గతంలో అనేక అరాచకాలకు పాల్పడిన విషయాలు బయటకొచ్చాయి. మనోరమ తల్లి గతంలో ఓ వ్యక్తిని తుపాకీతో బెదిరించిన వీడియోలు అందరినీ షాక్‌కు గురిచేసేలా ఉన్నాయి. కొందరు గ్రామస్థులను మనోరమ చిన్న రివాల్వర్‌తో బెదిరించారు. వీడియోల్లో ఈ విషయం స్పష్టంగా కనిపించింది. చేతిలో తుపాకీ పట్టుకొని గ్రామస్థుల దగ్గరకు వెళ్లిన పూజా ఖేద్కర్ తల్లి.. వారితో దురుసుగా వ్యవహరించింది. తన పేరిట ఆ భూమి పత్రాలు ఉన్నాయని మనోరమ వాదించింది.తనకు రూల్స్ చెప్పొద్దని వారికి రైతులకు వార్నింగ్ కూడా ఇచ్చింది. పూజ తండ్రి, మనోరమ భర్త దిలీప్ రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్. ఆయన భారీగా ఆస్తులు కూడబెట్టారు. పుణే జిల్లాలో ముల్షీ తాలూకాలో 25 ఎకరాలు సంపాదించారు. పక్కనే ఉన్న రైతుల భూములను ఆక్రమించేందుకు వారి కుటుంబం ప్రయత్నించినట్టు ఆరోపణలు ఉన్నాయి. వారి దౌర్జన్యాలను రైతులు ప్రతిఘటించడంతో దిలీప్ భార్య మనోరమ కొందరిని వెంటబెట్టుకుని తుపాకీతో రైతులను బెదిరించారు. ఈ విషయంపై రైతులు పుణెలోని పౌడ్ పోలీస్‌స్టేషన్‌లో దిలీప్ కుటుంబంపై ఫిర్యాదు చేశారు.పుణేలో అసిస్టెంట్ కలెక్టర్‌గా ఉద్యోగంలో చేరకముందే తనకు ఎన్నో సౌకర్యాలు కావాలని పూజా డిమాండ్ చేయడంతో వివాదం చెలరేగింది. తన ప్రైవేట్ ఆడి కారుకు రెడ్-బ్లూ బీకన్ లైట్లు, వీఐపీ నంబర్‌ప్లేటు పెట్టారు. మహారాష్ట్ర ప్రభుత్వం అనే స్టిక్కర్ అమర్చారు. తనకు ప్రత్యేక వసతి సౌకర్యాలు కల్పించాలని, తగినంత సిబ్బందితోపాటు ఓ కానిస్టేబుల్‌తో అధికారిక ఛాంబర్‌ను కేటాయించాలని పట్టుబట్టారు. అధికారులకు ఆమె పంపించిన వాట్సాప్ సందేశాలు బయటపడ్డాయి.ఉద్యోగం కోసం ఓబీసీ సర్టిఫికేట్‌తో పాటు కంటి సమస్యకు సంబంధించి తప్పుడు పత్రాలు సమర్పించినట్టు ఆరోపణలు వచ్చాయి. నకిలీ అంగవైకల్యం సర్టిఫికేట్‌తో ఆమె ఉద్యోగం పొందారా ? అన్న విషయంపై కూడా సందేహాలు కలుగుతున్నాయి. సివిల్స్‌లో 841 ర్యాంక్ వచ్చినప్పటికి ఓబీసీ సర్టిఫికేట్ తోనే ఆమె ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. పూజా తండ్రి మహారాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నతాధికారిగా పనిచేసి రిటైర్ అయ్యారు. క్రిమీలేయర్ కిందకు రావడంతో ఆమెకు ఓబీసీ రిజర్వేషన్ వర్తించదన్న వాదన కూడా ఉంది. పూజా ఓబీసీ సర్టిఫికేట్‌పై ఐఏఎస్ అకాడమీ దర్యాప్తు చేపట్టింది. పూజా ఖేద్కర్ వ్యవహారంపై ప్రధాని కార్యాలయం ఇప్పటికే దర్యాప్తుకు ఆదేశించింది. ఒక సభ్యుడితో ఏర్పాటుచేసిన ఈ కమిటీ రెండు వారాల్లో నివేదిక ఇవ్వనుంది. ఇందులో పూజా ఖేద్కర్ అవకతవకలకు పాల్పడినట్టు తేలితే.. ఆమెను విధుల నుంచి తొలగించే అవకాశం ఉంది.మరోవైపు తమ ఇంటి సమీపంలో ఉన్న ఫూట్ పాత్‌ను పూజా ఖేద్కర్ ఆక్రమించిందనే ఆరోపణలపై పుణే మున్సిపల్ అధికారులు స్పందించారు. ఆక్రమణలు నిజమే అని తేలడంతో వాటిని తొలగించాలని నిర్ణయించారు. జేసీబీలను తరలించి వాటిని కూల్చే ప్రక్రియను మొదలుపెట్టారు.

# మహావికాస్ అఘాడీకి ఎదురుదెబ్బ

**ముంబై, జూలై 13** మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలలో ఎన్డీయే (మహాయుతి) విజయభేటీ మోగించింది. మొత్తం 9 మంది అభ్యర్థులు గెలుపొందగా, ఐఐ నుండి ఒక అభ్యర్థి, కాంగ్రెస్ నుండి ఒకరు విజయం సాధించారు. బీజేపీకి చెందిన ఐదుగురు అభ్యర్థులు యోగేశ్ తిలేకర్, పంకజా ముండే, సదాభౌ ఖోట్, అమిత్ గోర్ఖే, పరిణయ్ ఫుకే విజయం సాధించారు. కృపాల్ త్రిమనే, షిండే గ్రూప్‌నకు చెందిన భావన గవాలీ, అజిత్‌దాదా గ్రూప్‌నకు చెందిన రాజేష్ విటేకర్, శివాజీరావు గార్జే విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ పాల్పడినట్లు భావిస్తున్నారు.మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల లోని 11 స్థానాలకు ఓటింగ్ జరిగింది, సాయంత్రం ఫలితాలు వెలు వడ్డాయి. మహాయుతి, మహావికాస్ అఘాడి మధ్య ఎన్నికలు జరిగాయి. మహాయుతి 9 స్థానాల్లో గెలుపొందగా, మహావికాస్ అఘాడి అభ్యర్థులు ఇద్దరు విజయం సాధించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ నిర్వహిం చగా, సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. 11 శాసనమండలి స్థానాలకు 12 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మహాయుతి తరపున ఐదుగురు అభ్యర్థులు పంకజా ముండే, యోగేష్ తిల్కర్, పరిణయ్ ఫుకే, అమిత్ గోర్ఖే, సదాభౌలకు బీజేపీ టిక్కెట్లు ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల్లో బీడ్ స్థానం నుంచి పంకజ కొన్ని ఓట్ల తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. కాగా, షిండే వర్గానికి చెందిన శివసేన ఇద్దరు అభ్యర్థులు కృపాల్ తుమానే, భావనా గాల్లీలకు టిక్కెట్లు ఇచ్చింది. అజిత్ పవార్ ఎన్సీపీ నుంచి శివాజీరావు గార్జే, రాజేష్ విటేకర్ పోటీ చేశారు.షెట్కారీ కాంగర్ పార్టీకి చెందిన జయంత్ పాటిల్ ఎన్నికల్లో ఓడిపోయారు. మహావికాస్ అఘాడి తరపున, శివసేన, యుబిటి, కాంగ్రెస్ ఒక్కో అభ్యర్థిని నిలబెట్టగా, శరద్ పవార్ ఎన్‌సిపి అభ్యర్థిని నిలబెట్టలేదు. భారతీయ షెట్కారీ కమ్‌గర్ పార్టీకి చెందిన జయంత్ పాటిల్‌కు మద్దతు ఇచ్చింది. ప్రజ్ఞా సతవ్‌కు 25 ఓట్లు, మిలింద్ నార్వేకర్‌కు 22 ఓట్లు, జయంత్ పాటిల్‌కు మొత్తం 12 ఓట్లు వచ్చాయి.మొత్తం అసెంబ్లీ స్థానాల సంఖ్య 288. ప్రస్తుతం రాష్ట్రంలో 274 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అటువంటి పరిస్థితిలో శాసనమండలి సభ్యుని ఎన్నికకు కనీసం 23 ఓట్లు అవసరం. మూడు-నాలుగు నెలల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలకు ముందు 11 మంది శాసన మండలి సభ్యుల పదవీకాలం జూలై 27తో ముగియనుంది. శాసనమండలి సభ్యులు విజయ్ గిర్కర్, నిలయ్ నాయక్, రమేశ్ పాటిల్, రాంరావ్ పాటిల్, మహదేవ్ జంకర్, జయంత్ పాటిల్, మనీషా కయాండే, అనిల్ పరబ్, వజాహత్ మిర్జా, పీ సతవ్, అబ్దుల్లా దుర్రానీల పదవీకాలం ముగుస్తోంది.

# అనంత్ పెళ్లి ఖర్చు 5 వేల కోట్లు...

**ముంబై, జూలై 13,** అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ వివాహ వేడుకకు సెలెబ్రిటీలంతా తరలివస్తున్నారు. ఇండియాలో ఎవ్వరూ చూడని స్థాయిలో చాలా గ్రాండ్‌గా ఈ వెడ్డింగ్ జరుగుతోంది. ఈ పెళ్లి గురించి భారత్‌లోనే కాదు. ప్రపంచ దేశాల్లోనూ మాట్లాడుకుంటున్నారు. హాలీవుడ్ సెలెబ్రిటీలతో పాటు పలు దేశాల రాజకీయ నేతలకి, అంతర్జాతీయంగా ఉన్న బడా వ్యాపారులకు ఇన్విటేషన్ పంపింది అంబానీ ఫ్యామిలీ. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు ప్రధాని నరేంద్ర మోదీనీ ఆహ్వానించింది. ఈ గెస్ట్ లిస్ట్‌లో బాలీవుడ్ ప్రముఖులతో పాటు క్రీడా రంగానికి చెందిన వాళ్లూ ఉన్నారు.ఇదంతా పక్కన పెడితే అసలు అంబానీ ఈ పెళ్లి కోసం చేస్తున్న ఖర్చు గురించే అంతా మాట్లాడుకుంటున్నారు. ఇక్కడే కాదు. అంతర్జాతీయంగా కూడా ఇదే హాట్ టాపిక్ అయింది. ప్రీవెడ్డింగ్ వేడుకల్నీ రెండు సార్లు చాలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసింది. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. అయితే పెళ్లికి ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానిపై ఎవరి అంచనాలు వాళ్లకున్నాయి. ఇప్పుడున్న సమాచారం ప్రకారమైతే కనీసం రూ.4-5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలుస్తోంది. "వామ్మో ఇంతా" అని మనకి అనిపిస్తుంది కానీ..అంబానీకి ఉన్న ఆస్తిలో ఇది అణువంతే. ముకేశ్ అంబానీకి ఉన్న మొత్తం ఆస్తి విలువలో ఇది 0.5% మాత్రమే. ఓ సాధారణ కుటుంబానికి చెందిన తండ్రి తన కొడుకు పెళ్లి కోసం చేసే ఖర్చుతో పోల్చుకుంటే ఇది చాలా తక్కువే అన్నమాట. ఎవరి ఆస్తిని బట్టి వాళ్ల ఖర్చుని లెక్కిస్తే ఇది తక్కువగానే కనిపిస్తుంది. అయితే...కొంత మంది ఈ ఖర్చు గురించి అనాలసిస్ కూడా చేస్తున్నారు. ముకేశ్ అంబానీ ఆస్తుల విలువ 123.2 బిలియన్ డాలర్లు. అందులో అనంత్ అంబానీ పెళ్లి కోసం చేస్తున్న ఖర్చు రూ.4-5 వేలు కోట్లు. ఇండియాలో సాధారణ ప్రజలు తమ పిల్లల పెళ్లి కోసం ఆస్తిలో 5-15% మేర ఖర్చు చేస్తారని అంచనా.రూ.50-కోటి వరకూ ఆస్తి ఉంటే పెళ్లి కోసం రూ.10-15 లక్షల ఖర్చు చేస్తారు. అదే రూ.10 కోట్ల కంటే ఎక్కువ ఆస్తి ఉంటే రూ.కోటిన్నర వరకూ పెళ్లి కోసం ఖర్చు పెట్టే అవకాశముంటుంది. ఇలా పోల్చుకుని చూస్తే ముకేశ్ అంబానీ తన కొడుకు పెళ్లి కోసం చాలా తక్కువగా ఖర్చు చేస్తున్నట్టే లెక్క. తన ఆస్తి మొత్తంలో కనీసం 1% కూడా పెట్టడం లేదన్నమాట. ఇంత తక్కువ ఖర్చు చేస్తేనే సెలబ్రేషన్స్ ఈ రేంజ్‌లో ఉంటే ఇంకాస్త ఎక్కువ బడ్జెట్ పెట్టి ఉంటే ఇంకా ఏ స్థాయిలో ఉండేదో

## జీతాలు ఇవ్వలేదని కిడ్నాప్

**హైదరాబాద్** మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదనే ఆగ్రహంతో సంస్థ ఉద్యోగుల్లో కొందరు తాము పనిచేస్తున్న సాఫ్ట్వేర్ సంస్థ సీఈవోనే కిడ్నాప్ చేశారు. జూబ్లీహిల్స్లో ఈ ఘటన జరిగింది. అపహరణకు గురైంది ఇన్ ఆర్బిట్ మాల్ ఎదురుగా ఉన్న టీ హబ్లో గిగ్లియాస్ సంస్థ సీఈవో రవిచంద్రారెడ్డి. ఆయన జూబ్లీహిల్స్లోని హుడా కాలనీలో నివస్తున్నారు. ఈ నెల 10న రాత్రి ఇంట్లో స్నేహితుడు మోహన్, తల్లి మాధవితో కలిసి రవిచంద్రారెడ్డి డిన్నర్ చేస్తుండగా ఆయన ఇంటిముందు ఓ కారు ఆగింది. అందులోంచి దిగిన కొందరు నేరుగా ఇంట్లోకి ప్రవేశించారు. రవిచంద్రారెడ్డి, మోహన్ను బలవంతంగా తమతో తీసుకుపోయారు. రవిచంద్రారెడ్డి కారును కూడా తీసుకువెళ్లారు.మాధవిని ఇంట్లోనే నిర్బంధించారు. మరుసటి రోజు మధ్యాహ్నం ఇంట్లో నుంచి బయటపడ్డ మాధవి, ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సెల్ఫోన్ సిగ్నల్స్, సీసీ ఫుటేజీ ద్వారా నిందితుల కార్లు బెంగళూరు హైవే మీదుగా వెళ్లినట్లు గుర్తించారు. రవిచంద్రారెడ్డి, మోహన్లను నాగర్కర్నూల్లోని ఓ హోటల్లో బంధించినట్లు తెలియడంతో పోలీసులు అక్కడకు వెళ్లి ఇద్దరినీ సురక్షితంగా రక్షించారు. రవిచంద్రారెడ్డిని అపహరించింది ఆయన సంస్థల్లో పనిచేస్తున్న 8మంది ఉద్యోగులని గుర్తించి.. వారిని అదుపులోకి తీసుకున్నారు. రవిచంద్రారెడ్డి సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇస్తానని 1500 మందిని నియమించుకున్నారని, అందరికీ శిక్షణ ఇచ్చి మూడు నెలలుగా ఉద్యోగం చేయించుకున్నారని, జీతాలు ఇవ్వలేదని నిందితులు ఆరోపించినట్లు తెలిసింది.

## సిక్స్ ప్యాక్ స్టెరాయిడ్స్



**హైదరాబాద్, జూలై 13** కరోనా తర్వాత ఫిటినెస్ విషయంలో అందరిలోనూ శ్రద్ధ పెరిగింది. పల్లె, పట్టణాలు, చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వ్యాయామాలు చేస్తున్నారు. జిమ్ముల్లో చెమటోడుస్తున్నారు. శరీరాకృతి, దేహదారుఢ్యం కోసం యువతీ యువకులు విపరీతంగా కష్టపడుతున్నారు. ఇలా జిమ్ముల్లో కష్టపడే వారిని కొందరు కేటుగాళ్లు లక్ష్యంగా చేసుకుంటున్నారు. గంటల తరబడి చెమటోడుస్తూ వ్యాయమం చేసే బదులు.. స్టెరాయిడ్లు వాడితే సులభంగా ప్యాక్స్ పెంచొచ్చంటూ మాయమాటలు చెబుతున్నారు. తక్కువ సమయంలో అనుకున్న ఫలితం వస్తుందని నమ్మబలికిస్తూ.. పలువురిని వలలో వేసుకుంటున్నారు. ఇప్పుడు అలాంటి ఘటనే సికింద్రాబాద్‌లో చోటు చేసుకుంది. జిమ్ కు వెళ్లే యువతకు స్టెరాయిడ్స్ సప్లై చేసే ఖాసీం అనే వ్యక్తిని సికింద్రాబాద్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు అరెస్టు చేశారు. అతని దగ్గరున్న ఇంజక్షన్లు, టాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.జిమ్లో వర్కవుట్ చేసే యూత్ టార్గెట్గా స్టెరాయిడ్స్ సప్లై చేస్తున్నాడు ఖాసీం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ దందా కంటిన్యూ చేస్తున్నారు. ఇక సమాచారం అందడంతో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఖాసీం ఇంటిపై దాడి చేశారు. కార్డియక్ స్టిమ్యులేటింగ్ డ్రగ్ థెర్మిన్ ఇంజక్షన్లు, క్యాండీపేస్ -200 క్యాప్సుల్స్, పలు రకాల ట్యాబ్లెట్లు స్వాధీనం చేసుకోసుని ఖాసీంను కటకటాలకు పంపారు.అంతేకాదు భయంకరమైన విషయాలు వెల్లడించారు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు. ఈ ఇంజక్షన్లను హార్ట్ సర్జరీ, పలు రకాల సర్జరీల్లో రక్తం పలుచబడేందుకు వాడతారని షాకింగ్ విషయాలు వెల్లడించారు. ఇలాంటి ఇంజక్షన్లు వాడడం ద్వారా గుండెపై తీవ్ర ఎఫెక్ట్ పడుతుందని, తద్వారా మరణిస్తారని చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. పోషక విలువలున్న ఆహారం తీసుకుంటూ వ్యాయామం చేయాలే తప్ప సిక్స్ ప్యాక్ కోసం ఇలాంటి అడ్డదారులు ఎంచుకోవద్దని సూచిస్తున్నారు అధికారులు.తిండి తింటేనే కండలొస్తాయి. మరి కండలు పెంచితే సరిపోద్దా.. కొవ్వు కరగాలంటే కష్టపడాలి.. వ్యాయామం చేయాలి. అప్పుడే బలానికి ఓ అర్ధంపర్ధం. కానీ ఆరోగ్యం కన్నా మజిల్ మేకింగ్‌పైనే ఎక్కువగా కాన్సంట్రేషన్ చేస్తోంది యువత. సల్మాన్ ఖాన్‌లా గుండీలు తీసి సిక్స్ ప్యాక్ బిల్డప్ కొట్టాలని చూస్తున్నారు. అలాంటి వాళ్లే ఇలా మోసపోతున్నారు. ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్ననారు. సో బీకేర్ ఫుల్.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ప్రజల వద్దకే ప్రజా పాలన

**ఇంటింటికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**

**బంక చందు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**

హుస్నాబాద్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజల వద్దకే పాలన అనే లక్ష్యంతో పనిచేస్తుందని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు అన్నారు శనివారంహుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్ మండలంలోని గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వివిధ గ్రామాలలోని 14 మందికి మొత్తం కలుపుకొని 3 లక్షల 50 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన ఆయన అన్నారు .గ్రామాలలో గాంధీనగర్, కుచనపల్లి, పందిళ్ళ, పొట్లపల్లి ,మదుద, మహమ్మదాపూర్ ,పోతారం, జిల్లెల గడ్డ,మీర్జాపూర్, తోటపల్లి .గ్రామాలలోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగినది ఇట్టి పంపిణీ కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నరాజు, పొతుగంటి బాలయ్య, సంఘ కుమార్, తైలం విక్రమ్ గట్టు రాములు బొంగోని శ్రీనివాస్, పోలు సంపత్ దానవీని రమేష్ మామిడి రాజు మడప యాదవ రెడ్డి ,అలువోజు కుమారస్వామి మాదాటి వెంకట్ రెడ్డి, బొమ్మగాని అంజయ్య. కట్కూర్ భాస్కర్ రెడ్డి. గాలిపల్లి శ్రీనివాస్. కళ్ళపల్లి వెంకటస్వామి. దేవ సాని నరసింహారెడ్డి . రామగిరి కుమార్.రణధీర్. సంఘ శ్రీధర్ .ఇంద్రసేనారెడ్డి. బొమ్మగాని హరిబాబు, బొమ్మగాని రాజు, ఏలేటి జగ్గారెడ్డి ,దొంతర వేణి శ్రీనివాస్ .,తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.వారి యొక్క ఆరోగ్య రీత్యా ప్రైవేటు హాస్పిటల్ లో



వైద్యం చేసుకోగా అయినా ఖర్చులో నుండి కొంత భాగాన్ని వారికి చేదోడు వాదోడుగా ఉంటుంది అని సీఎం నిధి నుండి సీఎం రిలీఫ్ ఫండ్ గా కొంత నగదు ఇచ్చి వారిని వారి కుటుంబాన్ని ఆదుకున్నట్టు ఉంటుందని వారి వారి గ్రామాలలోకి వెళ్లి వారికి ఈ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వము మండల కేంద్రానికి పిలిపించుకొని చెక్కులు పంపిణీ చేసేది అని అలాగే అప్పటి ప్రభుత్వ గ్రామస్థాయి నాయకులను తీసుకువెళ్లి చెక్కులు తెచ్చుకునేది కానీ ఇప్పుడు ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రజా పరిపాలన దిశగా వారు వారి యొక్క మండల స్థాయి గ్రామస్థాయి నాయకులతో మా గ్రామానికి వచ్చి చెక్కులు ఇవ్వడం చాలా సంతోషకరమని మా హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు

# నిబంధనలు పాటించని ప్రైవేటు దవాఖానాలు.

**జోరుగా సాగుతున్న లింగ నిర్ధారణ పరీక్షలు.**

**భ్రూణ హత్యలకు ప్రోత్సహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు.**

**ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీలు చేయడంలో వైద్యాధికారులు విఫలం**

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి.**

**డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి**

హుస్నాబాద్ఉమ్మడి జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా అర్హత లేకుండా నర్సింగ్ హోమ్ లో మల్టీ స్పెషాలిటీ సంతన సౌపాయ కేంద్రాలు విచ్చలవిడిగా అబార్షన్లు చేస్తున్న గాని తనిఖీలు నిర్వహించి శాఖపరమైన చర్యలు తీసుకోవడంలో జిల్లా వైద్యాధికారులు పూర్తిగా విఫలమయ్యారని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి విమర్శించారు.

శనివారం ఆయన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తిరుపతి మాట్లాడుతూ ప్రవేశ హాస్పిటల్ లో పిట్టల్లాగా రోగుల ప్రాణాలు పోతున్న గాని హాస్పటల్ తనిఖీలు నిర్వహించి శాఖపరమైన చర్యలు తీసుకోవడంలో వైద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అనుమతులు లేకున్నా రోగుల పట్ల ఆసుపత్రి యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సకాలంలో వైద్యం అందిస్తాలేరని భ్రూణ హత్యలు నిర్వహిస్తున్నారని వైద్యాధికారుల దృష్టికి తీసుకుపోతేనే తనిఖీలు నిర్వహిస్తున్నారు. కానీ వారు స్వతహాగా తనిఖీలు నిర్వహించి శాఖ పరమైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్లో ఫైర్ అనుమతి లేకుండా పార్కింగ్ స్థలాలు లేకుండా రోగులకు సౌకర్యాలు కల్పించకుండా ఈరోజు ఎలాంటి అనుమతులను పరిశీలించకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా అనుమతులు ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలకు అనుమతిరిస్తున్నారని ఆయన అన్నారు. సూపర్ స్పెషాలిటీ మల్టీ స్పెషాలిటీ సంతాన సౌపల్య కేంద్రాలు నర్సింగ్ హోమ్ లు పెట్టుకుంటూ అమాయక రోగుల దగ్గర లక్షల రూపాయలు వసూలు చేస్తున్న గాని అర్హులైన వైద్యులు లేకున్నా నడిపిస్తున్న హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో వైద్యాధికారులు ఎందుకు ఎనకడుగు వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. హాస్పటల్లో ధరల పట్టికలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ఆయన అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ పర్యవేక్షణకు ఒక నిజనిర్ధారణ కమిటీ ప్రజలకు రోగులకు న్యాయం జరిగే విధంగా జిల్లా వైద్యాధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. గౌరవ కలెక్టర్ గారు తక్షణమే స్పందించి ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా నిర్వహిస్తున్న హాస్పటలపై బృణ హత్యలు చేస్తున్న హాస్పటల్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు×జి లక్పతి నాయక్× నాయకులు అనిల్ వంశీ సిద్ధూ వినయ్ రాజ్ కుమార్ యాదవ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ విద్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ఖమ్మంస్థానిక గుట్టల బజార్ ఖమ్మం లోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఈరోజు కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం వేడుకగా జరిగింది . అభయా ఫౌండేషన్ హైదరాబాద్ వారు రీగల్ రెక్నా పర్డ్ అనే కార్పొరేట్ సంస్థ సౌజన్యం తో ఖమ్మం లోని వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స వారి ప్రోత్సాహం తో శ్రీ రామకృష్ణ విద్యాలయం పాఠశాల కు కంపుటర్ ల్యాబ్ ను స్పాన్సర్ చేశారు . ముఖ్య అతిథి అయిన శ్రీ బాలచంద్ర విద్యార్థులను ఆచార్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆట పాట గేయం అభినయం ద్వారా విద్య నేర్పించే విధానాన్ని వివరిస్తూ మాట్లాడారు , విద్యార్థులు సమాజంలో ఎదురవుతున్న సమస్యలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశం గురించి అభయా భవిత లోని 10 అంశాల ద్వారా వివరించారు . పాఠశాల అధ్యక్షులు గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచం లో పిల్లలకు విలువల తో కూడిన విద్య తో పాటు గా సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన , అందులోనూ కంప్యూటర్ విద్య ఎంతో అవసరం అని అందుకు పిల్లలకు తక్కువ ఖర్చు తో కంప్యూటర్ విద్య ను కూడా అందించేందుకు సహకరించిన అభయ ఫౌండేషన్ , రీగల్ రెక్నార్డ్ , విహె సంస్థలకు ధన్యవాదాలు తెలియజేశారు . బాలచందర్ బెరుకు తొణుకు లేని మాట , పెద్దలతో పెద్దవాడిగా , పిల్లలతో పిల్లవాడిగా మారిన తీరు , సంకోచం లేని ముందు చూపు వారి నుంచి నేర్చుకోవాలి అని , ఈ కంప్యూటర్ ల్యాబ్ కంటే ముందరే వారి అమూల్యమైన రచన కంపాస్ అనే పుస్తకం పాఠశాల లైబ్రరి కి పంపారు . అందులో పిల్లల లో ఉండే ఎన్నో సమస్యలు వాటికి పరిష్కారాలను వివరించిన తీరు ఎంతో స్ఫూర్తి దాయకం అని పాఠశాల ప్రధానాచార్యా సంతోష గౌతం అన్నారు . ఈ కార్యక్రమం లో ఖమ్మం విభాగ్ అధ్యక్షులు గోంగూర వెంకటేశ్వరరావు , పాఠశాల కార్యదర్శి శ్రీనివాసరావు , విభాగ్ కార్యదర్శి వేమవరపు సుబ్బారావు , ప్రబంధ కారుని సభ్యులైన అశోక్ , అచ్యుత్ , యుగేందర్ , చరణ్ , మోతుకూరి నారాయణ , తెలంగాణ నారాయణ పాఠశాల అధినేత చెంద్రశేకర్ , పోషకులు , పూర్వ విద్యార్థులు , ప్రబంధకారిణి సభ్యులు పాఠశాల ఆచార్య బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ పోలీస్.. సూపర్

హైదరాబాద్, జూలై 13హైదరబాద్ రోడ్లపై వెళ్తూంటే ఎక్కడైనా ట్రాఫిక్ పోలీసులు కనిపిస్తే అన్ని డాక్యుమెంట్లు ఉన్నా సరే ఎందుకైనా మంచిదని దూరం దూరంగా వెళ్లిపోతూంటారు వాహనదారులు. ఏదో సాకు పెట్టుకుని ఫైన్ వేస్తారని భయం. కెమెరాలు పట్టుకుని ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర కనిపించారంటే.. ఇంకా భయం. అది వారి డ్యూటీ. వారి పని చలాన్లు జనరేట్ చేయడమే కాదు.. ట్రాఫిక్ సాఫీగా సాగేలా చేయడం కూడా. కానీ రోడ్లు బాగు చేయడం వాళ్ల పని కాదు. ఆ రోడ్లు బాగోలేకపోతే ట్రాఫిక్ సరిగ్గా ఉండదు. వర్షాలు పడినప్పుడు .. నీళ్లు నిలబడిపోతే.. వాటిని డ్రైనేజీల్లోకి మళ్లించే బాధ్యతను కొంత మంది పోలీసులు తీసుకుంటూ ఉంటారు. ఇలాంటి మంచి పోలీసులు హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో ఎక్కువగానే ఉన్నారు. అలాంటి మరో ట్రాఫిక్ పోలీసు గురించే ఇప్పుడు మన చెప్పుకునేది. ఆయన పేరేంటో తెలియదు. లింగంపల్లి నుంచి మొహదీపట్నం వచ్చే రూట్‌లో ఆర్టీసీ డిపో దగ్గర ట్రాఫిక్ సిగ్నల్ ఉంది. ఐటీ ఉద్యోగులతో పాటు నిర్మాణ రంగ కంపెనీలకు చెందిన వాహనాలు, స్కూల్ బస్సులతో ఎప్పుడూ రద్దీగానే ఉంటుంది. కానీ ఆ రోడ్డు మాత్రం సగం కోసుకుపోయి ఉంటుంది. ట్రాఫిక్ ఆగిపోయినప్పుడు కొంత మంది కింద పడుతూ ఉంటారు. ఈ సమస్య చాలా కాలంగా ఉంది. అక్కడ విధులు నిర్వహించే పోలీసులకు కూడా వాహనదారులు ఇలా ఇబ్బంది పడటం సమస్యగా అనిపించింది. అయితే దాన్ని ప్రభుత్వం స్థాయిలో పరిష్కరించాలంటే సాధ్యమయ్యే పని కాదు. వారి విధి నిర్వహణలోనే తీరిక లేకుండా ఉంటారు.. ఇక ఆ సమస్యను ఫాలో అప్ చేయడం అంత తేలిక కాదు. అందుకే ఆ పోలీసులు కొత్తగా ఆలోచించారు. నిర్మాణంలో ఉన్న అపార్టుమెంట్లకు శ్లాబ్ మిక్సింగ్ తీసుకెళ్లే లారీల వాళ్లతో మాట్లాడారు. మిగిలిపోయినది ఉంటే... ఈ సారి రోడ్ పక్కన తాము చెప్పిన దగ్గర పోయాలని సూచించారు. ఇలా శుక్రవారం రోజున ఓ లారీలో కొంత మెటీరియల్ మిగిలిపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. విధుల్లో ఉన్నట్రాఫిక్ పోలీసు రోడ్డు పాడైపోయిన దగ్గర పోయించారు. మామూలుగా అయితే కుప్పలాగా పడిపోతుంది. అలా ఉంటే.. అసలుకే సమస్య వస్తుంది. దాన్ని రోడ్డుకు సమానంగా పరచాలి. ఆ బాధ్యతను కూడా ట్రాఫిక్ పోలీసే తీసుకున్నాడు. షూస్ పక్కన పెట్టి పార తీసుకుని ప్యాంట్ పైకి లాగేసుకుని రంగంలోకి దిగిపోయారు. రోడ్ ను సాఫీగా చేసేశారు. మాములుగా అయితే ఆ పోలీసుకు అంత రిస్క్ తీసుకోవాల్సిన అవసరం లేదు. కానీ రోజూ అక్కడ వాహనదారులు పడుతున్న ఇబ్బంది చూసి.. వెంటనే పరిష్కరానికి తన వంతు ప్రయత్నం చేశారు. ఇలా ఏబీపీ దేశం ప్రతినిధి ఆ దారిలో వెళ్తూ.. సిగ్నల్ పడినప్పుడు పని చేస్తున్న కానిస్టేబుల్ వీడియో తీశాడు. ఆయన ఎవరో.. కనుక్కునే అవకాశం రాలేదు. వెంటనే గ్రీన్ సిగ్నల్ పడింది. ఆ ట్రాఫిక్ పోలీస్ ఎవరైనా కావొచ్చు కానీ.. ఆ స్ఫూర్తి మాత్రం.. ఖచ్చితంగా వాహనదారులుక మేలు చేస్తుంది. అలాంటి వారిని ప్రోత్సహిస్తే మరింత మందికి స్ఫూర్తి లభిస్తుంది

## లెక్చరర్ అవరామెత్తిన జిల్లా కలెక్టర్

సూర్యాపేటసూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం నాడు జిల్లాలో పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనికీ చేసారు. లెక్చరర్ అవతారమెత్తి ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీ ఫిజిక్స్ క్లాసును విద్యార్థులకు బోధించారు. 35 నిమిషాల పాటు ఫస్ట్ ఇయర్ ఫిజిక్స్ లోని ఫార్ములా గురించి ఎలా గుర్తుంచుకోవాలి స్వయంగా వివరించారు.

## శ్రీజయ కెమికల్స్ ఘటనలో కార్మికుడు మృతి

యాదాద్రిచౌటుప్పల్ (మం) దండు మల్కాపురం వద్దగల శ్రీజయ కెమికల్ కంపెనీలో గ్యాస్ లీక్ ఘటనలో కార్మికుడు మృతి చెందాడు.శుక్రవారం నాడు గ్యాస్ లీకై పదకొండు మంది కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.వారిలో ఎనిమిది మందిని 8 మందిని వనస్థలిపురంలోని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కార్మికుడు మృతి చెందాడు. మరో ఐదుగురి పరిస్థితి విషమంగా వుంది. నాలుగు నెలల క్రితం ఇలాంటి ఘటనలో కార్మికుడు మృతి చెందాడని సమాచారం.

## కటీఆర్ తీరుపై ఓయూలో విద్యార్థుల నిరసన

హైదరాబాద్కేటీఆర్ తీరును నిరసిస్తూ ఓయూలో టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసనకు దిగారు.వారిని పోలీసులు అరెస్ట్ చేసారు. కేటీఆర్ నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నాడని వారు ఆరోపించారు.ఉద్యోగాలను అడ్డుకుంటున్నాడని కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసే ప్రయత్నం చేసారు. నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను అరెస్టు చేసారు పోలీసులు..

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com